మహబూబ్‌నగర్
వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

ప్రభుత్వ కార్యాలయంలో జన్మదిన వేడుకలలో సిబ్బంది బిజిబిజి...

గద్వాల ప్రతినిధి ఏప్రిల్ 1 ప్రభాతవార్త : వైద్య ఆరోగ్య శాఖలోని కొంతమంది ఉద్యోగులకు ఫోటోలపై ఉన్న ప్రేమ, విధి నిర్వహణలో మాత్రం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఫోటోల పిచ్చి అంతా ఇంతా కాదని తోటి ఉద్యోగులు అంటున్నారు. ఎవరి పిచ్చి వారికానందం అన్నట్టుగా అది వాళ్ళ పర్సనల్ విషయం అని మరి కొందరు సిబ్బంది అంటున్నారు, కానీ జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో సుమారు 60కి పైగా శాఖలు ఉండగా అందులో వైద్య ఆరోగ్య శాఖలో పనిచేసే కొంతమంది ఉద్యోగుల తీరు వర్ణనాతీతం అంటున్నారు. కలెక్టరేట్ సముదాయంలో ఫోటోలు దిగడంలో ఆ శాఖలో పనిచేసే ఉద్యోగుల రూటే సపరేటు అని, మిగతా శాఖల ఉద్యోగులు అంటున్నారు. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన విషయం ఏంటంటే ఈ నెల 18న వైద్య శాఖలో పనిచేసే ఓ ఉద్యోగి జన్మదిన వేడుకలు ఘనంగా ప్రభుత్వ కార్యాలయంలో, అది కూడ జిల్లా ఉన్నతాధికారులు ఉన్న సముదాయంలో కేకులు తెచ్చి కట్ చేయించడం జరిగింది. ఏ శాఖ వారైనా చేయగలరా అంటే అది ఒక వైద్య ఆరోగ్య శాఖ వారే అలా చేయగలరు అంటున్నారు. ఎందుకంటే ఆ శాఖలో వారిని అడిగేవారు, ప్రశ్నించేవారు కరువంటున్నారు. జన్మదిన వేడుకలు, పెళ్లిరోజు వేడుకలు ఒక వ్యక్తికి సంబంధించినవి, ప్రభుత్వ శాఖలకు సంబంధించినవి కావు కాబట్టి అలాంటివన్ని ఉద్యోగ సమయం పూర్తి అయ్యాక కార్యాలయంలో కాకుండా బయట ఆత్మీయులు, సన్నిహితుల మధ్యన చేసేకునేలా ఉండాలి అనే చర్చ జరుగుతుంది. ప్రభుత్వ కార్యాలయాల్లో చేయడం తప్పు అంటున్నారు. నెటిజన్లు ఇప్పటికైనా ప్రభుత్వ కార్యాలయంలో ప్రైవేటు కార్యక్రమాలు, వేడుకలు నిర్వహించే వారిపై చర్యలు తీసుకోకపోతే ఇంతింతై, వటుడింతై.. అన్నట్టుగా ఈ రోజు జన్మదిన వేడుకలు, రేపు పెళ్లి రోజు వేడుకలు, ఆ తర్వాత విందులు.. ఇలా అన్ని ఒకదాని వెనక ఒకటి చేసుకుంటూ పోయిన ఆచర్యపోనవసరం లేదంటున్నారు. జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయ ఉద్యోగులు కొంతమంది, పట్టణ ప్రజలు కేక్ కటింగ్ పలు రకాల చర్చలు జరుగుతున్నాయి. గతంలో సఖి కేంద్రంలో కూడా అధికారి జన్మదిన వేడుకలు జరుపుకోగా అప్పటి కలెక్టర్ సీరియస్ గా తీసుకొని విచారణ జరిపి సంబంధికులపై చర్యలు తీసుకోవడం జరిగిందని ఉద్యోగులు ఈ సంఘటనను గుర్తు చేస్తున్నారు.

వైద్య ఆరోగ్య కేక్ కట్ చేసి సంబరాలు చేసుకొంటున్న సిబ్బంది

మార్కెట్ గోదాంలో భారీగా అగ్ని ప్రమాదం..

మూడు ఫైర్ ఇంజండ్లతో మంటలను అదుపుచేసిన సిబ్బంది..

దాదాపుగా రూ.15 కోట్ల ఆస్థినష్టం..

సంఘటన స్థలాన్ని పరిశీలించిన అధికారులు..

పెబ్బేరు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త : పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ గోదాంలో భారీగా మంటలు చెలరేగిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. విషయం తెలుసుకున్న సంబంధిత అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని ఫైర్ ఇంజన్ల సహాయంతో మంటలను అదుపు చేసేందుకు తీవ్ర ప్రయత్నం చేశారు. ఈ ఘటనలో గోదాంలో నిల్వవున్న సీఎం.ఆర్.ఎఫ్ బస్తాలు, గన్ని బ్యాగులకు మంటలు చెలరేగాయి. భారీగా చెలరేగుతున్న మంటలను అదుపు చేసేందుకు అగ్నిమాపక సిబ్బంది తీవ్రంగా కృషి చేశారు. వీటిలో దాదాపుగా రూ.15 కోట్ల ఆస్థి నష్టం వాటిల్లినట్లు అధికారులు అంచన వేశారు. సంఘటన స్థలాన్ని ప్రజాప్రతినిధులు, మండల రెవెన్యూ అధికారి లక్ష్మి, ఎస్సై హరిప్రసాద్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఆదిశేషు, సివిల్ సప్లయ్ అధికారులున్నారు. విషయం తెలుసుకున్న జిల్లా అదనపు కలెక్టర్ నాగేష్ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. వ్యవసాయ గోదాం అగ్ని ప్రమాదానికి గురైన సంఘటనపై పలు అనుమానాలు వ్యక్తమౌతున్నాయి.

గోదాంలో మంటలను అదుపు చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

ఎమ్మెల్సీ కౌంటింగ్ వాయిదా..

మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల నియోజకవర్గ శాసనమండలి ఉప ఎన్నిక కౌంటింగ్ జూన్ 2కు పోస్టుపోన్

శాసన మండల ఉప ఎన్నిక కౌంటింగ్ జూన్ 2కు పోస్ట్‌పోన్

రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ జి. రవినాయక్

మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 01 ప్రభాతవార్త : ఈనెల 2వ తేదీన జరగనున్న మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల నియోజకవర్గ శాసనమండలి ఉప ఎన్నిక కౌంటింగ్‌ను జూన్ 2 తేదీకి వాయిదా వేస్తూ, జూన్ 5వ తేదీలోగా ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని కేంద్ర ఎన్నికల సంఘం ఈ మేరకు సోమవారం నోటిఫికేషన్ జారీ చేసినట్లు రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ జి. రవినాయక్ తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ మార్చి 16న ప్రకటించిందున అదేరోజు నుండి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చినట్లు ఎమ్మెల్సీ ఉప ఎన్నిక కౌంటింగ్ పార్లమెంట్ ఎన్నికలపై ప్రభావం చూపే అవకాశం ఉన్నందున కేంద్ర ఎన్నికల సంఘం ఉప ఎన్నికల కౌంటింగ్ జూన్ 5లోగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ఫలితాలు పార్లమెంట్ ఎన్నికలపై ప్రభావం చూపనున్నందున అందుకే నేడు వెలువడాల్సిన ఫలితాలను వాయిదా వేస్తున్నట్లు తెలుస్తుంది. ఉమ్మడి పాలమూరు జిల్లా మొత్తం ఫలితాల కోసం ఉత్కంఠగా ఎదురు చూస్తున్న తరుణంలో ఫలితాలు వాయిదా పడడంతో అంతా నిరాశ చెందారు.

లింగ నిర్ధారణకు పాల్పడితే చర్యలు తప్పవు...

నిబంధనలు ఉపక్రమిస్తే ఎంతటి వారినైనా ఊపేక్షించేది లేదు...

జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్ 01 ప్రభాతవార్త: లింగ నిష్పత్తిలో అసమానతలను తొలగించి సమాజంలో ఆడ పిల్లల శాతాన్ని పెంచేందుకు అందరు కృషి చేయాలని, లింగ వివక్ష చూసే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం ఐడీఓసీ సమావేశ మందిరంలో పీసీ పీఎన్డీటీ, డిస్ట్రిక్ట్ లెవల్ మల్టీ మెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ జిల్లా స్థాయి కమిటీపై వైద్య ఆరోగ్య శాఖ, ఐసీడీఎస్ అధికారులతో కలెక్టర్ ఉదయ్‌కుమార్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లింగ నిష్పత్తిలో అసమానతలను తొలగించి సమాజంలో ఆడపిల్లల శాతాన్ని పెంచాలన్నారు. గర్భస్థ శిశు నిర్ధారణ పరీక్షలు నిర్వహించే వారిపై చట్టపరమైన శిక్షలు అమలు చేయాలన్నారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో స్కానింగ్ సెంటర్లలో లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించకుండా తనిఖీలు నిర్వహించాలన్నారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో నార్మల్ డెలీవరీల శాతాన్ని పెంచాలన్నారు. జిల్లాలో సిజేరియన్లు 80శాతానికి పైగానే జరుగుతున్నాయని, జిల్లాలో ఆరోగ్యకరమన లింగ నిష్పత్తిని తీసుకొని రావాలన్నారు. జిల్లాలో జరుగుతున్న అబార్షన్లపై ఎప్పటికప్పుడు వైద్యాధికారులు సమాచారాన్ని సేకరించాలన్నారు. యాక్ట్‌ను అతిక్రమిస్తే ఎంతటి వారికైన కఠిన చర్యలు తప్పవన్నారు. ప్రైవేటు ఆసుపత్రులు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్లు ఉండాలన్నారు. లైసెన్స్‌లు రెన్యూవల్స్‌ను ఎప్పటికప్పుడు చేయించుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, డీఎంహెచ్ఓ సుధాకర్‌లాల్, చైల్డ్ ప్రొటెక్షన్ చైర్మన్ లక్ష్మణరావు, ప్రైవేటు, ప్రభుత్వ ఆసుపత్రుల వైద్యులు తదితరులు ఉన్నారు.

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

పార్లమెంట్ ఎన్నికలు విజయవంతం చేయాలి:జిల్లా కలెక్టర్

నారాయణపేట ప్రతినిధి, ఏప్రిల్ 01 ప్రభాతవార్త : సోమవారం జిల్లా కలెక్టర్ మీటింగ్ హాల్‌లో జిల్లా అధికారులతో కన్వెర్జెన్స్ మీటింగ్‌పై సమీక్ష చేస్తూ ట్రైనింగ్ టూ ఎలక్షన్ స్టాఫ్, పిఓ, ఎపిఓలకు ఈనెల 2న టిఎస్‌డబ్ల్యుఆర్ఇఎస్ ఎర్రగుట్ట యాద గిరి రోడ్డు నారాయణపేటలో నిర్వహించే శిక్షణకు అందరు హాజరు కావాలని సూ చించారు. ఎపిక్ కార్డులు తీసుకురావాలని ఆదేశించారు. హెల్ప్‌డెస్క్‌లో ఎపిఓలు ఎపిక్ కార్డులు రేపు ఇవ్వాలని అన్నారు. ఫారం 12పోస్టల్ బ్యాలెట్ కొరకు పూర్తిచేసి ఇవ్వాలని ఇతర ఎన్నికల సిబ్బంది ఉంటే వారు డ్యూటీలో ఉన్న వివరాలు అందజేయాలన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష

పాలమూరుపై.. పట్టు ఎవరిది..?



- 1952లో పార్లమెంట్ నియోజకవర్గంగా ఏర్పాటు
- 10సార్లు విజయం సాధించిన కాంగ్రెస్ అభ్యర్థులు..
- మూడు సార్లు బీఆర్ఎస్ అభ్యర్థులు గెలుపు..
- ఎంపీ స్థానాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సీఎం రేవంత్‌రెడ్డి
- గత ఎన్నికల్లో పోటీ పడ్డ అభ్యర్థులే మళ్లీ బరిలో..
- ఉత్కంఠ పోరులో నెగ్గేదెవరు..

మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 1, ప్రభాతవార్త: ఉమ్మడి జిల్లాలో ఎన్నికల సందడి ప్రారంభమైంది. పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో ఆయాపార్టీలో జోష్ పెంచాయి. మహబూబ్‌నగర్‌లో మూడు ప్రధానపార్టీలు బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులుగా డీకే అరుణ, చల్లా వంశీచంద్‌రెడ్డి, మన్నె శ్రీనివాస్‌రెడ్డి బరిలో ఉన్నారు. అయితే మహబూబ్‌నగర్ పార్లమెంట్‌కు సీఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జిగా ఉండడంతోపాటు సొంత జిల్లా కావడంతో రెండు పార్లమెంట్ స్థానాల్లో కాంగ్రెస్ జెండా ఎగుర వేసే దిశగా అడుగుల వేస్తున్నారు. బీజేపీలో మోడీ మానియా కొనసాగుతుండడం పార్టీకి కలిసివస్తున్నట్లు చెప్పవచ్చు. బీఆర్ఎస్ పార్టీని అధికార పార్టీ బలంగా దెబ్బకొడుతుండగా, రోజుకు ఒకరు పార్టీని వీడుతుండగా శ్రేణులు కొంత అయోమయంలో ఉన్నట్లు తెలుస్తున్నది.

మహబూబ్‌నగర్ పార్లమెంట్ వివరాలు..

ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు: మహబూబ్‌నగర్, జడ్చర్ల, దేవరకద్ర, షాద్‌నగర్, మక్తల్, నారాయణపేట, కొడంగల్

మొత్తం ఓటర్లు	16,80,417
పురుషులు	832080
మహిళలు	848293
ఇతరులు	08

పార్లమెంట్‌లో కాంగ్రెస్ క్లీన్ స్వీప్..

1952లో మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజక వర్గంగా ఏర్పాటైంది. అప్పటి నుంచి 17సార్లు సాధారణ ఎన్నికలు జరుగగా 10సార్లు కాంగ్రెస్ అభ్యర్థులే గెలుపొంది కాంగ్రెస్‌కు కంచుకోటగా మార్చుకున్నారు. జనతాదళలన ఒకసారి, బీజేపీ నుంచి ఒకసారి గెలుపొందగా, 2009, 2014, 2019లో నుంచి టీఆర్ఎస్ అభ్యర్థులే వరుసగా మూడు సార్లు ఎంపీగా గెలుపొంది హ్యాట్రిక్ సాధించారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా కాంగ్రెస్ అభ్యర్థులు క్లీన్ స్వీప్ చేశారు. షాద్‌నగర్ నుంచి వీర్లపల్లి శంకర్, జడ్చర్ల నుంచి జనంపల్లి అనిరుధ్‌రెడ్డి, మహబూబ్‌నగర్ నుంచి యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, దేవరకద్ర నుంచి జి మధుసూదన్‌రెడ్డి, మక్తల్ నుంచి వాకిటి శ్రీహరి, నారాయణపేట నుంచి పర్ణికారెడ్డి, కొడంగల్ నుంచి మఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజయం సాధించారు. కాంగ్రెస్ అభ్యర్థిగా చల్లా వంశీచంద్‌రెడ్డి బరిలో నిలిచారు. రాష్ట్రంలోనే తొలి అభ్యర్థిగా సీఎం రేవంత్‌రెడ్డి చల్లాను ప్రకటించడం, మహబూబ్‌నగర్ పార్లమెంట్ పరిధిలోని 7అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందడంతో వంశీకి కలిసివచ్చే అంశాలుగా చెప్పవచ్చు. అయితే సీఎం సొంత జిల్లా కావడం, అందులోనూ పార్లమెంట్ ఇన్‌చార్జిగా ఆయన ఉండడంతో గెలుపును ప్రతిష్టాత్మకంగా తీసుకున్నట్లు తెలుస్తున్నది. బీజేపీ అభ్యర్థిగా జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణకు అధిష్టానం టికెట్ కేటాయించింది. శాంతికుమార్, జితేందర్‌రెడ్డి టికెట్ ఆశించినా అరుణకే గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని గుర్తించిన టికెట్ కేటాయించినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. టికెట్ కేటాయించకపోవడంతో జితేందర్‌రెడ్డి సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. బీఆర్ఎస్ నుంచి సిట్టింగ్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డికే గులాబీ బాస్ మొగ్గు చూపారు. తాను గత పదేండ్లలో పార్లమెంట్‌లో తెలంగాణ, పాలమూరు సమస్యలపై - మిగతా3లో..

మహబూబ్‌నగర్ పార్లమెంట్ పరిధిలో నియోజవర్గాల వారీగా ఓటర్ల వివరాలు..

అసెంబ్లీ	పోలింగ్ కేంద్రాలు	పురుషులు	మహిళలు	ఇతరులు	మొత్తం ఓటర్లు
మహబూబ్‌నగర్	272	1,28,268	1,30,377	13	2,58,658
జడ్చర్ల	274	1,11,354	1,11,863	05	2,23,222
దేవరకద్ర	289	1,18,372	1,20,705	00	2,39,077
నారాయణపేట	270	1,16,261	1,19,254	02	2,35,517
కొడంగల్	275	1,19,237	1,23,020	10	2,42,267
మక్తల్	284	1,19,474	1,23,863	01	2,43,338
షాద్‌నగర్	252	1,19,114	1,19,211	13	2,38,338

నరేంద్రమోడీతోనే దేశ భద్రత..

సాధ్యంగాని హామీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్‌ను తరిమికొడదాం

గెలిపిస్తే కురుమూర్తి క్షేత్రాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతా

బిజెపి జాతీయ అధ్యక్షురాలు, పాలమూరు పార్లమెంట్ అభ్యర్థి డికె అరుణ

చిన్నచింతకుంట, ఏప్రిల్ 01 ప్రభాతవార్త : నరేంద్రమోడీతోనే దేశ భద్రత సాధ్యమని మహబూబ్‌నగర్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి డికె అరుణ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో చిన్నచింకుంట, కౌకుంట్ల, దేవరకద్ర మండలాల ముఖ్య కార్యకర్తల స్థాయి సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ దేశంకోసం, ధర్మంకోసం అంకిత భావంతో అండగా నిలవాలని ఆమె పిలుపునిచ్చారు. పాలమూరు పార్లమెంట్ ఎన్నికల్లో గెలిస్తే శ్రీ కురుమూర్తి క్షేత్రాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామన్నారు. కాంగ్రెస్ బిఆర్ఎస్‌కు ఓటు వేస్తే మనపై మనం వేటు వేసుకున్నట్లే అన్నారు. కాంగ్రెస్ వాళ్లు 17 సీట్లు గెలిచేది లేదు, 6 గ్యారంటీలు అమలు చేసేదిలేదు. ఇంతవరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఏ ఒక్క గ్యారంటీ అమలు చేయలేదని ప్రజలు నమ్మించి మోసం చేయడం కాంగ్రెస్ అలవాటే అన్నారు. గతంలో కెసిఆర్ మోసం చేసినట్లే కాంగ్రెస్ ఇప్పుడు తెలంగాణ ప్రజలను మోసం చేసిందని అలాంటి పార్టీని ఓటుతో తరిమికొట్టాలని ఆమె పిలుపునిచ్చారు. ప్రతి బిజెపి కార్యకర్త మా బలమని క్షేత్రస్థాయిలో మీరంతా కష్టపడితే వచ్చే ఐదేళ్లలో అంతా బాగుంటామని అన్నారు. నిరుపేదలకు బియ్యం మరో ఐదేళ్లు ఇవ్వబోతున్నామని, ముద్రరుణాలు, ఆయుష్మాన్ - మిగతా3లో..

హాజరైన మహిళలు, కార్యకర్తలు

మాట్లాడుతున్న డికె అరుణ

ఇది వచ్చిన కరువు కాదు .. అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కరువు..

పంటలెండి రైతులు అరిఘోస పడుతుంటే పట్టించుకోని సీఎం రేవంత్‌రెడ్డి

నీళ్లు, కరెంటు లేక ఎండిపోయిన వరి పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే

ప్రతి ఎకరానికి 20 వేలు రైతులకు నష్టపరిహారం చెల్లించాలి ఎమ్మెల్యే డిమాండు

గద్వాల ప్రతినిధి ఏప్రిల్ 1 ప్రభాతవార్త: రైతన్నలకు నేనున్నానని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ భరోసా ఇస్తుండగా, కాంగ్రెస్ సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు మాత్రం ఇతర పార్టీల నాయకులను కాంగ్రెస్‌లో చేర్చుకునే పనిలో బిజిబిజిగా ఉన్నారని గద్వాల ఎమ్మెల్యే ఎద్దేవా చేశారు. ప్రభుత్వం రైతులను ఆదుకునే వరకు రైతులకు అండగా బీఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుంది అన్నారు. సోమవారం గద్వాల నియోజకవర్గం కెటి దొడ్డి మండల పరిధిలోని ఉమిత్యాల గ్రామంలో ఎండిపోయిన పంట పొలాలను ఎమ్మెల్యే పరిశీలించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రైతులకు సరైన నీళ్లు కరెంటు లేక అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రైతులు ఆత్మహత్యలను పురుగుల మందు తాగి మరణించేవారు అన్నారు. మరి కొంతమంది ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లేవారు అన్నారు. రైతుల కష్టాలను చూసిన నాయకుడు కేసీఆర్ రైతుల కోసం తెలంగాణ రాష్ట్రానికి సాధించుకోవడంతో, రైతులు అభివృద్ధి చెందారన్నారు. కోట్లాడి సాధించుకుని తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో పదేళ్లపాటు కేసిఆర్ పాలనలో మొదట వ్యవసాయ రంగానికి పెద్దపీట వేయడం జరిగిందన్నారు. దేశానికి వెన్నెముక లాంటి వాడు రైతు అని కేసీఆర్ ఎల్లప్పుడు అనేవారు రైతుల కోసం అనేకమైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. పెట్టుబడి కోసం రైతుబంధు పథకాన్ని ప్రవేశపెట్టి రైతులకు పెట్టుబడి సహాయాన్ని అందించి రైతులు ఆర్థికంగా ఎదగానికి కృషి చేయడం జరిగింది. అదే విధంగా రైతులకు ఉచిత 24గంటల కరెంటు అందిస్తూ సాగునీరు రెండు పంటలకు చివరి ఆయకట్టు వరకు అందించి ప్రతి ఒక్క రైతును ఆదుకోవడం జరిగింది. అనుకోని సందర్భంలో రైతు మరణిస్తే ఆ కుటుంబం రోడ్డు పాలు కాకుండా ఉండడానికి రైతు బీమా ద్వారా ప్రభుత్వమే ఇన్సూరెన్సు కట్టి ఆ కుటుంబానికి 5 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన రైతు పక్ష నాయకుడు కేసీఆర్ ని పేర్కొన్నారు. కాని ఇప్పుడు ఎన్నికల సమయంలో అబద్ధపు మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంతోనే కరువు వచ్చిందని కరెంటు కష్టాలు ప్రారంభమయ్యాయని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలు ఆటకెక్కాయని ధ్వజమెత్తారు. డిసెంబర్ 9న రూ. 2లక్షల రుణమాఫీ అంటూ హామి ఇచ్చిన కాంగ్రెస్ అన్నదాతను పూర్తిగా ఆగం చేసిందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఎండిన పంటలకు ప్రతి ఎకరాకు రూ. 20 వేల నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండుచేశారు. రైతులకు పరిహారం ఇచ్చేవరకు ప్రభుత్వాన్ని వెంటాడుతామని హెచ్చరించారు. గ్రామీణ ప్రాంతాలలో రైతులకు ఎలాంటి ఇబ్బంది ఉంది. నీళ్లు ఉన్నాయా కరెంటు ఉన్నాయిగానే అనే విషయాన్ని ఏనాడు కూడా మంత్రులతో గాని అధికారులతో గాని స్థానిక కాంగ్రెస్ నాయకులతో గాని చర్చించలేదు. కర్ణాటక రాష్ట్రంలో కూడా మీ పార్టీ అధికారంలో ఉన్నది కాబట్టి సీఎం కర్ణాటక ప్రాంతం నుండి ఈ ప్రాంతం రైతులకు నీళ్లు అందించే విధంగా వెంటనే ఐదు టీఎంసీలను నీటిని పంపింగ్ చేసుకుని రైతులకు పొలాలకు సాగునీరు అందించే విధంగా ప్రయత్నించాలని ఎమ్మెల్యే కోరారు. ఎండిపోయిన వరి పంటలకు వెంటనే ప్రతి ఎకరాకు 20 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రాజశేఖర్, వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఉరుకుందు, మాజీ సర్పంచు సత్యనారాయణ, బీఆర్ఎస్ పార్టీ నాయకులు చక్రధర్ రావు, వెంకటేశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, హనుమంతు, రఘువర్ధన్‌రెడ్డి, వెంటన్న గౌడ్, యుగేందర్ గౌడ్, రాజేశ్, చంద్రశేఖర్, కృష్ణ, గోపి, గోకరయ్య, శేఖర్, టీచరు గోవిందు, రంగారెడ్డి, శేఖర్, నాయకులు, కార్యకర్తలు రైతులు యూత్ సభ్యులు అతిథులు పాల్గొన్నారు.

ఎండిన పంట పొలాలను పరిశీలిస్తూ రైతులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

ఎండిన పంట పొలాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

ప్రధాని చొరవతోనే అయోధ్యకు విమాన సర్వీసు..

-బిజేపి దేవరకద్ర నియోజకవర్గ ఇంచార్జి కొండ ప్రశాంత్‌రెడ్డి

దేవరకద్ర,ఎప్రిల్ 01 ప్రభాతవార్త: దేశ ప్రధాని నరేంద్రమోది ప్రత్యేక చొరవతోనే హైద్రాబాద్ నుండి అయోధ్యకు ప్రత్యేక విమాన సర్వీసు ప్రారంభమైందని బిజేపి దేవరకద్ర నియోజకవర్గ ఇంచార్జి కొండ ప్రశాంత్‌రెడ్డి అన్నారు.దీనికి ప్రధాని నరేంద్రమోది సూచన మేరకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి జ్యోతిరాధిత్య సింధియా ఆమోదం తెలుపడం జరిగిందన్నారు.దీని వెనుక కేంద్ర మంత్రి,తెలంగాణ బిజేపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి కృషి కూడ చాలా ఉందన్నారు.అందుకే ఈ విమాన సర్వీసు త్వరగా అందుబాటులోకి వచ్చిందన్నారు.దీంతో పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డికే.అరుణతో పాటు కేంద్ర పార్టీ నాయకులందరికి దేవరకద్ర నియోజకవర్గ ప్రజల తరపున కొండ ప్రశాంత్‌రెడ్డి ధన్యవాధాలు తెలిపారు.ఈ విమాన సర్వీసు హైద్రాబాద్‌నుండి అయోధ్యకు ప్రతి మంగళ,గురు,శనివారాలలో నడుస్తుందన్నారు.ఈ సౌకర్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రశాంత్‌రెడ్డి కోరారు.

కొకుంట్ల తహశీల్దార్ కార్యాలయంలో చలివేంద్రం ..

దేవరకద్ర,ఎప్రిల్ 01 ప్రభాతవార్త: కొకుంట్ల మండల తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం చలివేద్రం ఏర్పాటు చేశారు.కొకుంట్లకు చెందిన దివంగత కోట్ల మాన రెడ్డి,కొట్ల వెంకట్‌రెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు కోట్ల రవి అధ్వర్యంలో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు.కోట్ల రవి తల్లి కృష్ణమ్మ, తహశీల్దార్ ఎల్లయ్య చేతుల మీదుగా ఈ చలివేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి రవి మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడానికి ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.దీనిని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ సందర్భంగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన కోట్ల రవిని అందరూ అభినందించారు.ఈ కార్యక్రమంలో వైస్ యంపీపీ తుమ్మల సుజాత శేఖర్‌రెడ్డి,పిఏసిఎస్ డైరెక్టర్ కృష్ణగోపాల్,పుట్టపల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాసరావు,రాజోళి మాజీ సర్పంచ్ కృష్ణవేణి రామకృష్ణ,శివకుమార్,నరేందర్‌రెడ్డి,కొండన్న తదితర గ్రామస్థులు పాల్గొన్నారు.

దేవాలయాలలో ఆర్యవైశ్యమహిళా భక్తుల పూజలు..

-ఒకే రోజు 7 దేవాలయాలలో పూజలు

దేవరకద్ర,ఎప్రిల్ 01 ప్రభాతవార్త: దేవరకద్రకు చెందిన ఆర్యవైశ్యమహిళా భక్తుల పూజలు సోమవారం వివిద ప్రాంతాలలోని దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.జిల్లా మహిళా సంఘం అధ్వర్య ంలో దేవాలయాలను దర్శించడంలో భాగంగా వారంతా ఈ పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవాలయంతో పాటు ఆత్మకూర్ వాసవికన్యకాపరమేశ్వరి అమ్మవారు,మదనాపూర్,కొత్తకోట,పెబ్బేరు,కేతేపల్లి,వనపర్తిలలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవాలయాలలో ఈ పూజలు నిర్దహించారు.ఈ సందర్భంగా అమ్మవారికి కుంకుమార్చన పూజతో పాటు చీర,సారె,పూలను అందజేసి పూజలలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షురాలు గుద్దేటి మంజుల రాణి,కోశాధికారి కల్వసరిత,దేవరకద్ర ఆర్యవైశ్య మహిళా సంఘం సభ్యులు అలంపల్లి శ్రీదేవి,దోమ కళ్యాణి,దోమవాణిశ్రీ,మారం లావణ్య,బిల్లకంటి సుజాత,శ్రీజ,కల్వలక్ష్మి,వలకొండ భార్గవి,ఎలిశెట్టి వీణ,భారతి తదితర మహిళలు పాల్గొన్నారు.

అంగన్‌వాడి కేంద్రంలో పౌష్టికాహార పదార్థాల పంపిణీ

శ్రీరంగాపురం ఏప్రిల్ 1 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని మూడవ అంగన్‌వాడి కేంద్రంలో గ్రామీణ ఆరోగ్య పోషణ దినం సోమవారము నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ పంచాయితీ కార్యదర్శి నందకిశోర్ పాల్గొనడం జరిగింది. ఆయన గర్భిణీలకు, బాలింతలకు పిల్లలకు పోషకాహార లోపం రాకుండా చూసుకోవాలని, క్రమం తప్పకుండా ఎప్పటికప్పుడు ఆరోగ్య చెకప్ చేసుకోవాలని పలు సూచనలు చేయడం జరిగింది. అంగన్‌వాడీ కేంద్రంలో ఇచ్చే పౌష్టికాహారాన్ని అంగన్‌వాడి కేంద్రంలో ఎల్కేజీ, యూకేజీ బుక్స్‌తో పాటు పిల్లలకి ఆటపాటలతో కూడిన విద్యను అందిస్తున్నారు. అంగన్‌వాడి టీచర్ మంజులరాణి పిల్లల చురుకుదనాన్ని పిల్లల తల్లిదండ్రులకు వివరించడం జరిగింది. 7 నెలల నుండి 3 సంవత్సరాలలోపు పిల్లలకి బాలామృతం గుడ్లు పంపిణీ చేయడం జరిగింది. పిల్లలకు బరువులు ఎత్తులు చూసి వారి తల్లిదండ్రులకి పిల్లల స్థితిని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆశవర్కర్ భాగ్యలక్ష్మి, మహిళా సంఘం విఓ కవిత, గోవిందమ్మ, గర్భిణీలు, బాలింతలు పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.

అనుమానస్పదంగా మహిళ మృతి

పెబ్బెరు ఏప్రిల్ 1 ప్రభాతవార్త : పెబ్బెరు మున్సిపాలిటీ కేంద్రంలోని 12వ వార్డులో అనుమానస్పదంగా మహిళ మృతి చెందిన సంఘటన సోమవారం కలకలం రేపింది.స్థానికులు,కుటుంబ సభ్యులు,పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..కర్ణాటక రాష్ట్రం గుండ్రేకుల గ్రామానికి చెందిన సరస్వతి (30) పెబ్బెరు కు చెందిన సురేష్ కు గత పది సంవత్సరాల క్రితం వివాహం జరిగింది.పట్టణంలో ఒక అద్దె ఇంట్లో ఉంటున్నారు.ఈ దంపతులకు ఇద్దరు కుమారులు మధ్యానికి బానిసైన భర్త సురేష్ తరుచుగా గొడవ పడేవారు.సోమవారం తెల్లవారుజామున తన భార్య మృతి చెందిందని నేను కూడ చనిపోతున్నాను అని తన కుటుంబ సభ్యులకు విషయం చెప్పి పరారిలో ఉన్నాడు.కుటుంబ సభ్యులు హూటాహుటిన సంఘటన స్థలానికి చేరుకోగా అప్పటికే మృతి చెంది ఉండటంతో విషయాన్ని స్థానిక పోలీసులకు తెలిపారు.పోలీసుల సంఘటన స్థలానికి చేరుకొని పరిశిలించారు.అనంతరం మృతురాలి భర్తను పోలీసులు అదుపులోకి తీసకున్నారు.మృతురాలి తల్లితండ్రులు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై హరిప్రసాద్ రెడ్డి తెలిపారు.

శ్రీశైలం యాత్రికులకు మజ్జిగ మంచినీరు పంపిణీ..

అయిజ ఏప్రిల్ 1 ప్రభాతవార్త: మండల పరిధిలోని దేవబండ గ్రామానికి చెందిన మొబైల్ షాప్ నరసింహులు గౌడ్ కర్ణాటక రాష్ట్రం నుండి శ్రీశైలంకి పాదయాత్ర ద్వారా వెళుతున్న యాత్రికులకు సోమవారం దేవ బండ క్రాస్ రోడ్డు సమీపంలో గల మామిడి తోట దగ్గర మజ్జిగ మంచినీరు అందించారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని యాత్రికులకు ఆయా గ్రామాలలో ఉచిత భోజన టిఫిన్లు మంచినీరు మజ్జిగ లాంటి సదుపాయాలు భక్తులకు అందజేస్తున్నారు. ఇందులో భాగంగానే దేవబండ గ్రామానికి చెందిన యువత మజ్జిగ త్రాగునీరు అందించడంతో యాత్రికులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన సుదర్శన్ గౌడ్, కురువ నాగన్న, ఆర్.రామేష్ అయిజ తెలుగు విక్రమ్‌లు తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంటు ఎన్నికలను పకడ్బందీగా పారదర్శకంగా నిర్వహించాలి..

గద్వాల ప్రతినిధి ఏప్రిల్ 1 ప్రభాతవార్త: పార్లమెంటు ఎన్నికలను పకడ్బందీగా పారదర్శకంగా నిర్వహించేందుకు ఈవిఎం యంత్రాల పనితీరుపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు అపూర్వ చౌహాన్ ప్రిసైడింగ్ అధికారులకు సూచించారు. సోమవారం స్థానిక ఎంఏయల్డి కళాశాలలో ప్రిసైడింగ్ అధికారులకు ఏర్పాటు చేసిన మొదటి రోజు శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలలో ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకమని, ఎన్నికల సంఘం సూచనల మేరకు అధికారులు పాత్ర కీలకమని, ఎన్నికల సంఘం సూచనల మేరకు అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండి నియమాలను పాటిస్తూ ఎన్నికల సంఘం జారీ చేస్తున్న నూతన నిబంధనల ప్రకారం ఎన్నికలను నిర్వహించాలని అన్నారు. ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యం వహించకూడదని, పోలింగు సందర్భంగా నిర్వహించాల్సిన విధుల పట్ల పూర్తి అవగాహన ఉండాలన్నారు. శిక్షణ పొందిన రోజు నుండి పోలింగు ముగిసే వరకు తీసుకోవాల్సిన అన్ని జాగ్రత్తల పట్ల పూర్తి అవగాహన ఉండాలని తెలిపారు. ఎన్నికల విధులకు నియమించబడిన ఉద్యోగులు, సిబ్బంది ఎలాంటి పార్టీలకు అభ్యర్థులకు అనుబంధంగా ఉండకూడదు. ఎన్నికల ప్రవర్తన నియమావళి కఠినంగా అమలు చేయబడుతున్నందున జాగ్రత్తగా విధులు నిర్వహించాలని, పోలింగు రోజు పోలింగు ముందు రోజు చేయాల్సిన పనులు చెక్ లిస్టు తయారు చేసుకుని అందుకు అనుగుణంగా విధులు నిర్వహించాలన్నారు. పోలింగు నాడు ఉదయం 6 గంటలకు మాక్ పోల్ నిర్వహించాలని సూచించారు. పోస్టల్ బ్యాలెట్ కోసం ఎన్నికల విధులలో పాల్గొంటున్న ప్రతి ఒక్కరు ఫారం -12 అందజేయాలన్నారు. ఈ సందర్భంగా పిఓలకు మాస్టర్ ట్రైనర్ పవర్ పాయింట్ ప్రజెంటెషన్ ద్వారా అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిసైడింగ్ అధికారులు, మాస్టర్ ట్రైనర్స్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లడుతున్న అదనపు కలెక్టర్ చౌహాన్

నిబంధనల ప్రకారం వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలి..

గద్వాల ప్రతినిధి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త : కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకొచ్చే వరి ధాన్యంను నిబంధనల ప్రకారం తీసుకోవాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ ముసిని వెంకటేశ్వర్లు అన్నారు. యాసంగిలో రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు గద్వాలలోని ఐడిఓసి సమావేశ మందిరంలో సోమవారం వ్యవసాయ, గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులు, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చే దన్యం తేమశాతం 17 లోపు ఉండేలా చూసుకోవాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ధాన్యాన్ని సేకరించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా 62 ప్రాంతాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసారని, రైతులు సద్వినియోగం చేసుకునేలా సంబంధిత సిబ్బంది సహకరించాలన్నారు. రైతులు తమ పోలాల వద్ద ఆరబెట్టిన ధాన్యమును సంబంధిత ఏఈఓలు పరిశీలించాక టోకెన్ రసీదు రాసి ఇవ్వాలన్నారు. ధాన్యాన్ని రైతులుకొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి తూకం చేయించుకోవాలన్నారు. క్వింటాలుకు కనీస మద్దతుధర గ్రేడ్ ఏరకం రూ.2203,సాధారణ రకానికి రూ.2183 చెల్లించనున్నట్లు తెలిపారు.రైతులు తమ ధాన్యాన్ని ప్రమాణాలకు అనుగుణంగా శుభ్రపరచి, ఎండబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చేలా చుడాలన్నారు. ధాన్యం తూకం వేసిన తర్వాత రైతులు కొనుగోలు రసీదు పోందాలన్నారు.

ధాన్యం కొనుగోలు ఇంచార్జీల శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్‌లు

ఆత్మకూర్ పిఎసిఎస్ పాలకవర్గం కాంగ్రెస్ గూటికి?

ఆత్మకూర్ ఏప్రిల్ 1 ప్రభాతవార్త : ఆత్మకూర్ మండలం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పాలకవర్గం కాంగ్రెస్ గూటికి చేరేందుకు ఈ నెల నాలుగున ముహూర్తం నిర్ణయించినట్లుగా విశ్వనీయంగా తెలిసింది ఉమ్మడి ఆత్మకూరు మండలంలో రేచింతల ఆత్మకూరు పిఎసిఎస్ పాలకవర్గాలలో టిఆర్ఎస్ పార్టీకి చెందిన గాడి కృష్ణమూర్తి లక్ష్మీకాంత్ రెడ్డి ప్రాథమిక వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులుగా బాధ్యత నిర్వహిస్తున్నారు.ఆత్మకూరు మండలంలో 13 మంది పిఎసిఎస్ డైరెక్టర్స్ గాను 2020లో జరిగిన సహకార సంఘ ఎన్నికల్లో 11 స్థానాలు టిఆర్ఎస్ చేకించుకోగా గుంటిపల్లి తిప్పడంపల్లి గ్రామాలకు చెందిన ఇద్దరు మాత్రం కాంగ్రెస్ పార్టీ డైరెక్టర్స్ గా విజయం సాధించారు.2020లో జరిగిన సహకార ఎన్నికల్లో అధ్యక్ష పదవి కోసం ఇరువురు నేతలు తీవ్రంగా పోటిపడుతున్నట్లుగా ప్రచారం జరగడంతో అందులో చంద్ర గడ్డి నుంచి పోటీ చేసినటువంటి అప్పటి టిఆర్ఎస్ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు నరేష్ రెడ్డిని అప్పటి అధికార టిఆర్ఎస్ నేతలే ఓడించారంటూ ప్రచారం జరిగింది ప్రస్తుతం మాత్రం బిజెపి జాతీయ నాయకులుగా ఉన్న మహబూబ్‌నగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు ఏపీ జితేందర్ రెడ్డి గత నెలలో అధికార కాంగ్రెస్‌లో చేరారు. ఆయన అనుచర వర్గంగా ప్రచారం కొనసాగుతున్న ఆత్మకూర్ పిఎసిఎస్ అధ్యక్షులుగా ఉన్నటువంటి గాడి కృష్ణమూర్తితో పాటుగా మెజారిటీ డైరెక్టర్ ఈ నెల 4న అధికార పార్టీ కాంగ్రెస్ లో చేరేందుకు మూహూర్తం నిర్ణయించనట్లుగా తెలిసింది మఖ్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి మాత్రం ఆత్మకూర్ పిఎసిఎస్ పాలకవర్గాన్ని చేజారి పోకుండా విశ్వప్రయత్నాలు చేస్తున్నప్పటికి పిఎసిఎస్ పాలకవర్గం మాత్రం కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ముగ్గు చూపుతున్నట్లుగా పాలకవర్గాన్ని చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డైరెక్టర్ ఒకరు ప్రభాతవార్తకు వెల్లడించారు.ఇదిలా ఉండగా కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధమైన ఆత్మకూర్ పిఎసిఎస్ పాలకవర్గంతో పాటుగా ఉమ్మడి ఆత్మకూరు మండలంలోని పలువురు బిజెపి నాయకులు సైతం అధికార పార్టీ కాంగ్రెస్‌లో చేరేందుకు తమ వంతు ప్రయత్నాలు కొనసాగిస్తున్నట్లుగా తెలిసింది.

రూ.2501 ధర పలికిన సోన

దేవరకద్ర,ఎప్రిల్ 01 ప్రభాతవార్త: దేవరకద్ర వ్యవసాయమార్కెట్ యార్డుకు సోమవారం రైతులు 1357 కింటాళ్ళ సోనా (ఆర్ఎన్ఆర్) ధాన్యాన్ని విక్రయానికి తీసుకవచ్చారు.వీటికి అత్యధికంగా కింటాల్‌కు రూ.2501 ధర పలికింది.అతి తక్కువగా రూ.2009 ధర పలికింది.అలాగే 49 కింటాళ్ళ హంస ధాన్యాన్ని రైతులు విక్రయానికి తీసుకవచ్చారు.వీటికి అత్యధికంగా కింటాల్ ధాన్యానికి రూ.1789 ధర పలికింది.అలాగే అతి తక్కువగా 1719 ధర పలికింది.23 కింటాళ్ళ ఆముదాలను రైతులు విక్రయానికి తీసువచ్చారు.వీటికి అత్యధికంగా కింటాల్ ఆముదాలకు రూ.5734 ధర పలికింది.అలాగే అతితక్కువగా కూడ అంతే ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

ఉద్యోగులు నిబద్ధతలో ప్రజలకు సేవలందించాలి : అదనపు కలెక్టర్ చౌహాన్

గద్వాల ప్రతినిధి, ఏప్రిల్ 1,ప్రభాతవార్త : ఉద్యోగులు నిబద్ధతతో ప్రజలకు అందించే సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని అద నపు కలెక్టర్ స్థానిక సంస్థలు అపూర్వ చౌహాన్ అన్నారు. గద్వాల్ పుర కార్యాలయంలో రెవిన్యూ అధికారిగా పనిచేసే పదవి విర మణ పొందిన రాములును సోమవారం ఐడిఓసిలోని తన ఛాంబ ర్‌లో సన్మానించారు. రాములు శేష జీవితం ఆయురారోగ్యాలతో, ఆనందంగా గడవాలని ఆకాంక్షించారు.

జిల్లా కమిటి ఆధ్వర్యంలో మెడికల్ కళాశాల సిబ్బంది నియామకం

నారాయణపేట ప్రతినిధి, ఏప్రిల్ 01 ప్రభాతవార్త : సోమవారం జిల్లా కలెక్టర్ చాంబర్ హాల్‌లో నారాయణపేట మెడికల్ కళాశాల కొరకు తాత్కాలిక ఉద్యోగుల నియామకం తదితర అంశాలపై సమీక్షించారు. మెడికల్ కళాశాలలోని పోస్టులకు నోటిఫికేషన్ ద్వారా ఇవ్వాలన్నారు. జిల్లా ఎంపిక కమిటి ద్వారా ఉద్యోగులను ఎంపిక చేయాలన్నారు. ఎంతమంది అవసరం ఉంటుందో అడిగి తెలుసుకున్నారు. మెరిట్ ప్రకారం ఇవ్వాలని రోస్టర్ పద్ధతిని చూడాలన్నారు. జిల్లా ఎంపిక కమిటిలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, డిఎంహెచ్ఓ, వెటర్నరీ, సోషల్‌వెల్ఫేర్ అధికారి తదితరులు సభ్యులుగా ఉంటారని తెలిపారు. సమావేశంలో కళాశాల ప్రిన్సిపల్ డా. రాంకిషన్, డిఎంహెచ్ఓ డా.సౌభాగ్యలక్ష్మి, సూపరింటెండెంట్ రంజిత్, ఆర్ఎంఓ పాల్గొన్నారు.

ప్రభుత్వం ఉపాధి హామీ కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలి..

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు,అజయ్ డిమాండ్

అమరచింత,ఏప్రిల్ 1,ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలకు ప్రభుత్వం కనీస సౌకర్యాలు కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు,అజయ్ డిమాండ్ చేశారు.సోమవారం అమరచింత మండల పరిధిలోని నాగుల్ కడుమూరు గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనుల కూలీల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,వేసవికాలంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న ఉపాధి కూలీలకు కూలి డబ్బులు ఇవ్వడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ కూలీలకు రోజుకు 600 ఇవ్వాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అలాగే ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రదేశంలో వేసవికాలంలో కూలీలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా టెంటు వేయాలని,ప్రథమ చికిత్స తో పాటు మౌలిక వసతులు కల్పించాలని జీవోలు ఉన్న అధికారులు అమలు చేయడం లేదని ఆయన అన్నారు.ఇప్పటికైనా అధికారులు ఉపాధి కూలీలకు సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఆయన అధికారులను కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఉపాధి పొందిన జాబ్ కార్డు ఉన్న కూలీలకు ఏడాదికి 12,000 ఇస్తానని ఎన్నికల్లో హామీ ఇచ్చిన ఇప్పటి వారికి అమలు చేయడం లేదని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి హామీకులకు ఇచ్చిన హామీని అమలు చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఉపాధి హామీ కూలీలు ప్రమాదవశాత్తు మరణిస్తే జాబ్ కార్డు ఉన్న కూలీలకు ఇన్సూరెన్స్ ద్వారా కుటుంబానికి 500000 ఇవ్వాలని ఆయన అన్నారు.ఉపాధి హామీ కూలీల సమస్యల పరిష్కరించకుంటే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఆందోళనకు సిద్ధమవుతామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో శంకర్,ఆంజనేయులు,రాజేశ్వర్ రెడ్డి,చిన్న నాగన్న,పద్మ,అనంతమ్మ,నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాగల్ కడుమూర్ గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతున్న ఎస్ అజయ్

విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు..

మక్తల్, ఏప్రిల్ 01 ప్రభాతవార్త : మండలంలోని అనుగొండ ప్రాథమిక పాఠశాలలో 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులలో గత మార్చి నెలలో వందకు, వందశాతం హాజరైన 28మంది విద్యార్థినీ, విద్యార్థులను పాఠశాల ప్రదానోపాధ్యాయులు డి. వెంకటేష్ ప్రోత్సాహక బహుమతులు అందించి అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఉత్తమ విద్యార్థులు అంటే క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై తరగతి గదిలో ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను శ్రద్ధగా విని, నేర్చుకొని క్రమశిక్షణగా ఉండే వాళ్లను ఉత్తమ విద్యార్థులుగా చెప్పవచ్చని అలాంటి విద్యార్థినీ, విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించి వారి తల్లిదండ్రులకు వారు పుట్టిన గ్రామానికి మంచిపేరు తెచ్చిన వాళ్ల వుతారని అన్నారు. అందుకే అన్ని తరగులు విద్యార్థినీ, విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై ప్రోత్సాహక బహుమతులకు అర్హతను పొందాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జె.ప్రేమ్‌కుమార్, బి. టైటాస్ పాల్‌లు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

అంబేద్కర్ 4వ జాతర కరపత్రం విడుదల

మక్తల్, ఏప్రిల్ 01 ప్రభాతవార్త : మక్తల్ నియోజకవర్గం అంబేద్కర్‌నగర్‌లో పూలే అంబేద్కర్ 4వ జాతర కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. నియోజవకర్గ ఇంఛార్జి కర్రె అంజి మాదిగ మాట్లాడుతూ ఏప్రిల్ 27న ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో అంబేద్కర్ కళాభవన్‌లో పూలె అంబేద్కర్ 4వ జాతర పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జాతరకు సంబంధించిన కరపత్రాలు విడుదల చేసి జాతరకు ప్రొఫెసర్లు జానపద కళాకారులు, మేధావులు వివిధ సంఘాల రాష్ట్ర అధ్యక్షులు పాల్గొంటారని తెలిపారు. పూలే, అంబేద్కర్‌ల జీవిత చరిత్ర వారు చేసిన సేవలను వివరిస్తూ రాత్రంతా ఆట, మాటతో జాతర కొనసాగుతుందని తెలిపారు. మక్తల్ మండల ప్రజలు, టౌన్ దళితులు, బహుజనులు వివిధ సంఘాల నాయకులు పూలే అంబేద్కర్ జాతర కార్యకర్తలు జాతరకు వచ్చి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పూలే అంబేద్కర్ 4వ జాతర మక్తల్ నియోజకవర్గం నాయకులు, బాల్‌రాజు, సుదర్శన్, వెంకటేష్, శ్రీను, నర్సింహులు, అంజి, కురుమూర్తి, రాజు, ఆనంద్ తదితరులు పాల్గొని కరపత్రం విడుదల చేశారు.

ప్రతిభ చాటిన విశ్వం అక్షర కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు ..

గద్వాల ప్రతినిధి ఏప్రిల్ 1 ప్రభాతవార్త: హైదరాబాద్ భారతీయ విద్యాభవన్ లో ఆదివారం రాత్రి జరిగిన ఈ అభ్యాస్ 10వ అవార్డుల ప్రధానోత్సవంలో గద్వాలలోని విశ్వం అక్షర కాన్సెప్ట్ స్కూల్ పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు రాష్ట్రస్థాయిలో జరిగిన మాథ్స్, సైన్స్, రీజనింగ్ ఒలంపియాడ్ పరీక్షలలో తమ ప్రతిభను చాటారు. రాష్ట్రస్థాయిలో ఒకటవ, రెండవ మూడవ ర్యాంకులను వివిధ విభాగాలలో కైవసం చేసుకున్నారు. మొత్తం 8 మంది విద్యార్థులు ఈ ర్యాంకులు సాధించారు. ఇట్టి విద్యార్థులను ఇస్రో , బెంగళూరు చంద్రయాన్ 3 ఆదిత్య ఎల్1 మిషన్లలో భాగమైన సీనియర్ సైంటిస్టులు హరినాథ్ రవికుమార్‌లు పాల్గొని విద్యార్థులను మోమెంటులతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో విశ్వం అక్షర కాన్సెప్ట్ స్కూల్ ప్రిన్సిపాల్ రత్నంను లైఫ్ టైం అచివ్ మెంట్ అవార్డు ఫర్ ది ఇయర్ 2024 తో ఘనంగా సత్కరించారు. ఈ ఘనవిజయాలకు కారణమైన పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు, ఉపాధ్యాయులకు వారిని ప్రోత్సాహించిన తల్లిదండ్రులను పాఠశాల కరస్పాండెంట్ పత్తి శ్రీధర్ తమ యొక్క అభినందనలు తెలియజేశారు.

రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చాటిన పాఠశాల విద్యార్థులు

ఖిల్లాలో వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం..

ఖిల్లా ఘణపురం,ఏప్రిల్ 1,ప్రభాత వార్త : మండలంలో ఐకెపి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినట్లు తహసిల్దార్ పాండు నాయక్ తెలిపారు.2023,24 సంవత్సరానికి గాను యాసంగి పంటల వరి కొనుగోలు కేంద్రాలను సోమవారం మండలంలోని షాపురం మానాజీపేట గట్టుకాడపల్లి ఉప్పరపల్లి గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని మండల వ్యవసాయ అధికారి మల్లయ్య ఎంపీఈవో వెంకటాచారి తెలిపారు.ఆయా గ్రామాల రైతులు వరి కొనుగోలు కేంద్రాలలో వడ్లు అమ్మకాలు జరుపుకోవాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల మహిళా సమైక్య నాయకురాలు సీసీలు పాల్గొన్నారు.

షాపూర్ గ్రామం

పాలమూరుపై.. పట్టు ఎవరిది..?

మొదటి పేజీ తరువాయి భాగం..

పోరాడానని, తాను లోకల్ అని తనకు మద్దతు ఇవ్వాలంటూ ఇటీవల జరిగిన బీఆర్ఎస్ పార్లమెంట్ సమావేశంలో ఆయన మాట్లాడడం చర్చనీయాంశంగా మారింది.

2019 స్థాధారణ ఎన్నికల్లో.. 2019లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబ్‌నగర్ స్థానం కాంగ్రెస్ అభ్యర్థిగా బీజేపీ నుంచి డీకే అరుణ, చల్లా వంశీచంద్‌రెడ్డి, బీఆర్ఎస్ నుంచి మన్నె శ్రీనివాస్‌రెడ్డి పోటీలో ఉన్నారు. 4,11,402ఓట్లతో ఎంపీగా మన్నె శ్రీనివాస్‌రెడ్డి విజయం సాధించారు. సమీపం అభ్యర్థి డీకే అరుణ 3,33,573 ఓట్లు పొంది రెండో స్థానంలో నిలువగా 193,631ఓట్లతో చల్లా వంశీచంద్‌రెడ్డి మూడో స్థానంలో నిలిచారు. అయితే 2019లో ఎన్నికల సమయంలో రాష్ట్రంలో అధికారంలో బీఆర్ఎస్ పార్టీ ఉండగా మహబూబ్‌నగర్ పార్లమెంట్‌లోని 7అసెంబ్లీ నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులే గెలుపొందడం వారికి కలిసివచ్చినట్లు చెప్పవచ్చు. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా 7అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలే గెలుపొందడం చల్లా వంశీచంద్‌రెడ్డి కలిసి వచ్చే అవకాశం ఉన్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం పాటుపడతాం..

పాతవారి ప్రమేయం లేకుండా కొత్తవారికి

సభ్యత్వం కూడా ఇవ్వకూడదని తిరుమలగిరి కాంగ్రెస్ నాయకుల తీర్మాణం

బాలానగర్, ఏప్రిల్ 01 ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు తాము అండగా ఉన్నామని అలాంటి పాత కార్యకర్తలను విస్మరించి గ్రామంలో పార్టీ కార్యక్రమాలు సభ్యత్వం కూడా పాత కమిటి సభ్యులను సంప్రదించకుండా చేయకూడదని తిరుమలగిరి గ్రామ కాంగ్రెస్ పార్టీ కమిటి తీర్మాణించడం జరిగిందని ఆ పార్టీ నాయకులు తెలిపారు సోమవారం ఈ మేరకు బాలానగర్ మండల పరిధిలోని తిరుమలగిరి గ్రామంలో కాంగ్రెస్ పార్టికి చెందిన పలువురు కార్యకర్తలు, నాయకులు సమావేశమై పలు విషయాల పట్ల తీర్మాణించడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలోకి కొత్తగా జాయిన్ అయ్యేవారు సైతం పాత కమిటి సభ్యుల సమక్షంలో జరగాలని, సభ్యత్వం తీసుకున్న ఇతర ఎలాంటి కార్యక్రమమైనా పాత కమిటి సభ్యులకు తెలియకుండా చేయవద్దని తీర్మాణించడం జరిగిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ హనుమంతునాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన కార్యదర్శి నేనావత్ మోహన్, రవిందర్, నేనావత్ రవి, తిరుమలయ్య, వెంకటేష్, రాములు, భాగ్యనాయక్, శంకర్, రాంజీ, వెంకటయ్య, నారియా, మోత్య, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

జింకలపల్లిలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

ఇటిక్యాల, ఏప్రిల్ 01 ప్రభాతవార్త : జూరాల ఆయకట్టు కింద రైతులు యాసంగిలో పండించిన వరి పంటకు ఏ గ్రేడ్ వరి రకానికి క్వింటాలుకు రూ. 2203 ధర లభిస్తుందని అలాగే సాధారణ వారికి క్వింటాలకు రూ 2183 ధర ఉంటుందని వరికి తేమశాతం 17 శాతం ఉండేలా రైతులు చూసుకోవాలని ఎపిఎం కురుమయ్య తెలిపారు. సోమవారం మండల పరిధిలోని జింకలపల్లి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సిసి బీచుపల్లి, గ్రామ ఐక్య సంఘం అధ్యక్షురాలు తులసమ్మతో కలిసి వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎపిఎం కురుమయ్య మాట్లాడుతూ రైతులు పండించిన వరికి గరిష్టంగా 17 శాతం తేమ ఉండేలా చూసుకోవాలని అలాగే చెత్త, తాలు, మట్టిపెళ్లలు, రాళ్లు 1 శాతం ఉండేలా చూసుకోవాలని చెడిపోయిన, రంగుమారిన, మొలకెత్తిన, పురుగు తిన్న ధాన్యం 5 శాతం. పూర్తిగా తయారు కాని ముడుచుకుపోయిన ధాన్యం 3 శాతం. తక్కువ రకముల మిశ్రమం 6 శాతంపై విధంగా వరిలో నాణ్యత ప్రమాణాలు కలిగి ఉండాలని వరి కొనుగోలు కేంద్రానికి వచ్చేటప్పుడు చూసుకోవాలని ఎపిఎం కురుమయ్య రైతులను కోరారు.

మహనీయుల జయంతిలను ఘనంగా నిర్వహించండి

మున్సిపల్ అధికారులతో అచలపక్ష నాయకులు

అయిజఏప్రిల్1ప్రభాతవార్త:మహనీయుల జయంతిలను ఘనంగా నిర్వహించాలని అయిజ మండల అచలపక్ష కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్ ఏఈలకు వినతిపత్రం అందజేశారు.ఈసందర్భంగా మాట్లాడుతూ ఈ ఏప్రిల్‌నెలలో మహనీయుల జయంతిలు ఉన్నాయి.ఈనెలలో 5న బాబు జగ్జీవన్‌రామ్ జయంతి, అలాగే 11న మహాత్మా జ్యోతి బాపులే జయంతి ఉంది.మీరు మన అయిజపట్టణంలోని మాదిగ వాడలోని బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి ప్రభుత్వ పరంగా రంగులు వేయించగలరని కోరుచున్నాము. అలాగే ఈ నెల 14న అంబేద్కర్ జయంతి కార్యక్రమం కూడా ఉంది. కనుక ఆ విగ్రహానికి కూడా రంగులు వేసి ప్రభుత్వం పరంగా జయంతి కార్యక్రమాలను విజయవంతం చేయాల్సిందిగా వినతిపత్రం ద్వారా కోరారు.

సైనిక్‌స్కూల్‌కు ఎంపిక కావడంతో హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు

లింగాల, ఏప్రిల్ 01 ప్రభాతవార్త : దత్తారం ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థి రుక్మాపూర్ సైనిక్ స్కూల్‌కు ఎంపిక కావడంతో ప్రధానోపాధ్యాయురాలు, గ్రామస్తులు సోమవారం హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ మార్చి 10న అర్హత పరీక్ష రాసినట్లు తెలిపారు. ఇటీవల విడుదలైన ఫలితాల్లో దత్తారం గ్రామానికి చెందిన అదే గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న జి. హరీష్ అనే విద్యార్థి రుక్మాపూర్ సైనిక్ స్కూల్‌కు ఎంపికైనట్లు తెలిపారు. సైనిక్ స్కూల్‌కు ఎంపిక కావడంతో గ్రామస్తులు, పాఠశాల సిబ్బంది విద్యార్థినిని అభినందించారు. అనంతరం గ్రామస్తులు, విద్యార్థి తల్లిదండ్రులు కలిసి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నస్రీన్‌బేగం,విద్యాసాగర్‌నుశాలువాతో సన్మానించారు. విద్యార్థి తల్లిదండ్రులు సాయిలు, లక్ష్మి, జంగమ్మ, మల్లేష్, రాములు, రాజేష్, కళమ్మ పాల్గొన్నారు.

ప్రజల భద్రత కొరకు పోలీస్ కవాతు:ఎస్సై

కెటిదొడ్డి, ఏప్రిల్ 01 ప్రభాతవార్త : జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ రితిరాజ్ ఆదేశాల మేరకు జరగబోయే ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజల భద్రతపై భరోసా కల్పించడానికి కేంద్ర సాయుధ బలగాలచే నందిన్నె గ్రామంలో నిర్వహించడం జరిగిందని ఎస్సై శ్రీనివాస్‌రావు తెలిపారు. కెటిదొడ్డి మండల పరిధిలోని సోమవారం నందిన్నె గ్రామంలో సోమవారం సాయంత్రం కేంద్ర సాయుధ బలగాలచే ఐటిబిపి ఫ్లాగ్ ఏప్రిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ పార్లమెంటు, లోక్‌సభ ఎన్నికల్లో సమస్యాత్మక గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజల భద్రతకు భరోసా కల్పించడానికి కేంద్ర బలగాలచే కవాతు నిర్వహించడం జరిగింది. ఎన్నికల సమయంలో లోకల్ పోలీస్‌లతో పాటు కేంద్ర సాయుధ పోలీస్ బలగాలు విధులు నిర్వహిస్తారని ఎస్సై తెలిపారు. కార్యక్రమంలో కేంద్ర సాయుధ బలగాలు, కెటిదొడ్డి మండల పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

నవోదయలో ప్రవేశ పరీక్ష ఫలితాల వెల్లడి

బిజినేపల్లి, ఏప్రిల్ 01 ప్రభాతవార్త : వట్టెం జవహర్ నవోదయ విద్యాలయాల్లో 6,9వ తరగతులలో ప్రవేశానికి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా ఇటీవల నిర్వహించిన ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణులై, ఎంపికైన విద్యార్థుల ఫలితాలను నవోదయ విద్యాలయ సమితి విడుదల చేసినట్లు ప్రిన్సిపాల్ పి. భాస్కర్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 6వ తరగతిలో ప్రవేశానికి ఎంపికైన 80 మంది విద్యార్థులు, 9వ తరగతిలో ప్రవేశానికి ఎంపికైన 9 మంది విద్యార్థుల ఫలితాల వివరాలను నవోదయ వెబ్‌సైట్‌లో ఉంచినట్లు వివరించారు. ఎంపికైన విద్యార్థులకు వారి వ్యక్తిగత ఫోన్ నంబర్లకు, చిరునామాకు వాట్సాప్ మెసేజ్‌ల ద్వారా, పోస్టు ద్వారా సమాచారాన్ని అందించి, సంబంధిత ఫారములను పంపుతున్నట్లు ఆయన చెప్పారు. ఎంపికైన విద్యార్థులు వారి వ్యక్తిగత ఫోన్ నంబర్లకు, చిరునామాకు వాట్సాప్ మెసేజ్‌ల ద్వారా, పోస్టు ద్వారా సమాచారాన్ని అందించి, సంబంధిత ఫారములను పంపుతున్నట్లు ఆయన చెప్పారు. ఎంపికైన విద్యార్థులు వారి తల్లిదండ్రులు నవోదయ విద్యాలయానికి ప్రత్యక్షంగా రావలసిన అవసరం లేదని ఎంపికైన వారందరికి వ్యక్తిగతంగా సమాచారం అందించి ధృవపత్రాలను సేకరిస్తామని, అన్ని వివరాలను ఎంపికైన వారందరికి తెలుపుతామని ప్రిన్సిపల్ పేర్కొన్నారు.

వడదెబ్బ నుండి రక్షించుకుందాం పోస్టర్ విడుదల

వనపర్తి ప్రతినిధి ఏప్రిల్ 1 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో అన్ని జిల్లా కలెక్టర్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు నిర్వహించిన సమావేశంలో వడదెబ్బ తగలకుండా చేపట్టవలసిన చర్యల గురించి ప్రణాళిక గురించి పలు సూచనలు చేయడం జరిగింది. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల యందు ఓఆర్ఎస్ పాకెట్లు, ఐవీ ఫ్లూయిడ్స్ అత్యవసర మందులు అందుబాటులో ఉంచుకోవాలని, ప్రతి ఆసుపత్రిలో కొన్నఇ బెడ్లను వడదెబ్బ బాధితుల కోరకు కేటాయించాలని, అత్యవసర వాహనాలను అందుబాటులో ఉంచుకోవాలని ఆసుపత్రిలో యందు ఓఆర్ఎస్ కార్నర్లను ఏర్పాటు చేయాలని ప్రతిరోజు రిపోర్టులను ఆన్‌లైన్ నందు పొందుపరచాలని అన్ని డిపార్టుమెంటులతో కోఆర్డినేషన్ చేసుకుని మంచినీటి సరఫరా, ఎలక్ట్రిసిటీ , 24 గంటల పాటు ఉండేటట్లు చూసుకోవాలని సూచించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జయచంద్ర మోహన్,ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అల్లే శ్రీనివాసులు, ప్రోగ్రాం అధికారులు, డా.పరిమళ, డా.జోషి, పాల్గొనడం జరిగింది.

హనుమాన్ యూత్ సభ్యుల ఆర్థిక సాయం

ఇటిక్యాల, ఏప్రిల్ 01 ప్రభాతవార్త : మండల పరిధిలోని షాబాద్ గ్రామానికి చెందిన రాణా ప్రతాప్ ఎర్రవల్లిలో విద్యుత్ శాఖలో ప్రైవేట్ వర్కర్‌గా పనిచేస్తూ నెల రోజుల క్రితం విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌కు గురై మృతి చెందిన విషయం తెలిసిందే. ఆ బాధిత కుటుంబాన్ని ఆదుకునేందుకు మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాకు చెందిన హనుమాన్ యూత్ సభ్యులు ఆధ్వర్యంలో బాధిత కుటుంబాన్ని ఆదుకునేందుకు ఎర్రవల్లికి చెందిన 36 మంది ఇచ్చిన ఆర్థిక సాయం రూ. 27 వేల 700ల ఆర్థిక సహాయాన్ని సోమవారం షాబాద్ గ్రామంలోని ఆ కుటుంబానికి హనుమాన్ యూత్ సభ్యులు వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులు హనుమాన్ యూత్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,డికె అరుణ క్షమాపన చెప్పాలి...

గద్వాల ప్రతినిధి ఏప్రిల్ 1 ప్రభాతవార్త : తెలంగాణ ముఖ్యంత్రి రేవంత్ రెడ్డికి బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ బేషరతుగా క్షమాపణ చెప్పాలని జోగులాంబ గద్వాల జిల్లా పరిషత్ చైర్మన్ సరిత తిరుపతయ్య డిమాండ్ చేశారు.గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో గద్వాల బిజెపి,బిఆర్ఎస్ పార్టీలు బహిరంగంగా ఒక్కటై గెలువడం జరిగిందని సీఎం రేవంత్ రెడ్డి ఉన్న వాస్తవాన్ని చెప్పారు అని ఆమే అన్నారు.సోమవారం తన క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతు స్థానిక ఎమ్మెల్యే,బిజెపి నాయకులు డీకే అరుణ పై ఘాటు గా స్పందించారు.ప్రకృతి వికటించి జరిగే తప్పిదాలను ఎమ్మెల్యే రాజకీయం చేయడం తగదు అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై బిజెపి జాతీయ నాయకురాలు డికె అరుణ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఆమె తీవ్రంగా ఖండించారు.అత్త,అల్లుడిపై చైర్మన్ నిప్పులు చేరిగారు.అసెంబ్లీ ఎన్నికలలో బిసి అభ్యర్థులకు మోసం చేసి గద్వాలలో తెరాసకు డికె అరుణ ఓట్లు వేయించకపోతే అల్లుడెలా గెలుస్తాడన్నారు.జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ నిలబెట్టిన బిజెపి అభ్యర్థి గద్వాలలో 7 వేల ఓట్లు వచ్చినాయంటే

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జడ్పి చైర్మన్ సరిత

ఆమె ఆమె బీసీ అభ్యర్థి కి మోసం విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు.వాల్మీకి కులస్తులకు మోసం చేసిన విషయం వాస్తవం కాదా అని నిదీశారు.జములమ్మ గుడి మెట్లు,కానీ లేక బీచుపల్లి ఆంజనేయ స్వామి ఆలయం ఎక్కి చెప్పుతారో డికె అరుణ చెప్పాలని సరిత సవాలు విసిరారు.డికె అరుణ విషయంలో బిజెపి అధిష్టానం ఆలోచించాలని సరిత సూచన చేశారు.ఇన్ని రోజులు ఎమ్మెల్యే కు రైతులు గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు.ప్రకృతి వికటించి జరిగే తప్పిదాలకు ఎమ్మెల్యే రాజకీయాలు చేయడం తగదన్నారు.ఎదైన ఉంటే ప్రజలకు ఉపయోగపడే విధంగా సలహాలు సూచనలు చేస్తే బాగులుందని,తమ ఓటమికి ప్రతీకారంగా అరుణమ్మ మహబూబ్‌నగర్ పార్లమెంట్‌లో ఓటమికి ప్రతికారం తీర్చుకోవడానికి సిద్ధమన్నారు.విలేకరుల సమావేశంలో మున్సిపల్ చైర్మన్ డి.ఎస్ కేశవ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు మధుసూధన్ బాబు,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ లత్తిపురం వెంకట్రామి రెడ్డి,పట్టణ అధ్యక్షుడు ఇసాక్ ,కౌన్సిలర్లు మహేష్,శ్రీమన్నారాయణ ,శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్,నాగేంద్ర యాదవ్,భాస్కర్ యాదవ్,నాగ శంకర్,రంజిత్,జమ్మిచేడు సురేష్,రాంచందర్,పాష,కుమారి నారాయణ,జమల్,మోహిన్,మాజీ సర్పంచ్ చిన్నపాడు ఆంజనేయులు,నందిన్నె వెంకటేష్,రాఘవేంద్ర,కుమారి ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

వరి కొనుగోలు కేంద్రం ప్రారంభించిన అదనపు కలెక్టర్

నారాయణపేట ప్రతినిధి, ఏప్రిల్ 01 ప్రభాతవార్త : ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఎసిఎస్) ఆధ్వర్యంలో జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపుదారి వద్ద ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం నారాయణపేట జిల్లా (రెవెన్యూ) అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాకు చెందిన రైతులు తాము పండించిన వరి ధాన్యాన్ని ఆరబెట్టి ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలకు తీసుకు వచ్చి ప్రభుత్వం కల్పించిన మద్దతు ధరకు విక్రయించి లబ్ది పొందాలని సూచించారు. 2023,24 యాసంగి సీజన్‌లో జిల్లాలో 1,35,000 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని జిల్లా వ్యవసాయశాఖ అంచనా వేసిందని అందుకు అనుగుణంగా వరి ధాన్యం కొనేందుకు జిల్లాలో మొత్తం 123 వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు సివిల్ సప్లై డిఎస్ఓ సుదర్శన్ తెలిపారు. ఏప్రిల్ మొదటివారం లోపు వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని అందులో భాగంగానే శనివారం ఇఎసిఎస్ ఆధ్వర్యంలో సింగారం క్రాస్‌రోడ్ వద్ద వరి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశామని, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్ ప్రారంభించారని ఆయన చెప్పారు. జిల్లాలోని మరికొన్ని ప్రాంతాలలో శనివారం వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. కాగా ప్రస్తుతం ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాల్‌కు రూ. 2203, సాధారణ ఎకరానికి రూ. 2183 ధరలు లభించే అవకాశం ఉందని డిఎస్ఓ తెలిపారు. కార్యక్రమంలో సివిల్ సప్లై డి.ఎం దేవదాస్, సివిల్ సప్లై శాఖ అధికారులు, పిఎసిఎస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలని ప్రత్యేక కలెక్టర్‌కి వనతి

వనపర్తి ప్రతినిధి ఏప్రిల్ 1 ప్రభాతవార్త : వనపర్తి జిల్లా స్థానిక సంస్థల ప్రత్యేక జిల్లా కలెక్టర్ కి పెండింగ్ జీతాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ తో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.అరుణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంలో,జిల్లా వ్యాప్తంగా మెజార్టీ గ్రామాల్లో రెండు నుంచి ఐదు నెలల జీతాలు పెండింగ్లో ఉన్నట్టుగా వివిధ గ్రామపంచాయతీలో పనిచేసే కార్మికుల ద్వారా మా దృష్టికి వచ్చింది. ఇదే విషయాన్ని జిల్లా కలెక్టర్ కి జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని మండలాల్లో పెండింగ్ జీతాలు లిస్ట్ లిచతపూర్వక ఇవ్వడం జరిగింది.రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటవ తేదీన జీతాలు ఇస్తున్న ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులకు నెలలు నెలలు పెండింగ్ పెట్టడం భావ్యం కాదని,వాళ్ళ జీతాల కోసం జిల్లా కలెక్టర్ ప్రత్యేక నిధి నుంచి ట్రాన్స్ఫర్ చేసి కార్మికుల జీతాలు వెంటనే చెల్లించాలని డిమాంగ్ చేశారు.కలెక్టర్ స్పందిస్తూ త్వరలోనే పెండింగ్ జీతాలు అన్నిటిని చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది.ఏప్రిల్,మే నెలలో ఎండల తీవ్రంగా ఉండడం వలన ఉదయం 5 గంటల నుంచి 12 గంటల వరకే పని చేయించాలని సార్ను కోరగా కచ్చితంగా పంచాయతీ కార్యదర్శులకు చెప్పాలని కోరగా ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు.ఉమ్మడి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 33 కోట్ల రూపాయలు జీతాలు పెండింగ్లో ఉన్నాయి.ఇలా ఉంటే కార్మికులు ఏం తిని బతకాలని నాయకుల ఆవేదన వ్యక్తం చేయగా కచ్చితంగా జీతాలు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్న హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎదుట్ల కురుమయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిపల్లి గణేష్,ఐఎఫ్‌టియు జిల్లా కోశాధికారి సి.రాజు,వివిధ మండల నాయకులు గోవిందమ్మ,రాజు,గట్టమ్మ,కురుమయ్య,రామచంద్రయ్య,రాములు,వెంకటయ్య,అలివేల దేవమ్మ,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ కు వినతిపత్రం ఇస్తున్న
తెలంగాణ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ కమిటీ

పార్లమెంట్ ఎన్నికలను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలి..

ఎన్నికల పిఓ, ఎపిఓల శిక్షణ సమావేశంలో ఆర్డీఓ రామచందర్

ఇటిక్యాల, ఏప్రిల్ 01 ప్రభాతవార్త : పార్లమెంట్ ఎన్నికలను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ఈవిఎం యంత్రాల పనితీరుపై ఎన్నికలలో విధులు నిర్వహించే పిఓ, ఎపిఓలకు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని ఆర్డీఓ రామచందర్ ప్రిసైడింగ్ అధికారులకు సూచించారు. సోమవారం మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో గల ఏకశిలా ఇంటర్నేషనల్ పాఠశాలలో అలంపూర్ నియోజకవర్గానికి చెందిన పార్లమెంట్ ఎన్నికల్లో విధులు నిర్వహించే పిఓ, ఎపిఓల 4 రోజుల శిక్షణ సమావేశంలో ఆర్డీఓ రామచందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ, ఎన్నికలలో ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకమని, ఎన్నికల సంఘం సూచనల మేరకు అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండి నియమాలను పాటిస్తూ ఎన్నికల సంఘం జారీ చేస్తున్న నూతన నిబంధనల ప్రకారం ఎన్నికలు నిర్వహించాలన్నారు. ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యం వహించకూడదని, పోలింగ్ సందర్భంగా నిర్వహించాల్సిన విధుల పట్ల పూర్తి అవగాహన ఉండాలని శిక్షణ పొందిన రోజు నుండి పోలింగ్ ముగిసే వరకు తీసుకోవాల్సిన అన్ని జాగ్రత్తల పట్ల పూర్తి అవగాహన ఉండాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి కఠినంగా అమలు చేయబడుతున్నందున జాగ్రత్తగా విధులు నిర్వహించాలని, పోలింగ్ రోజు, పోలింగ్ ముందు రోజు చేయాల్సిన పనులను చెక్‌లిస్టు తయారు చేసుకుని అందుకనుగుణంగా విధులు నిర్వహించాలన్నారు. పోలింగ్ నాడు ఉదయం 6 గం.లకు మాక్‌పోల్ నిర్వహించాలని సూచించారు. పోస్టల్ బ్యాలెట్ కోసం ఎన్నికల విధులలో పాల్గొంటున్న ప్రతి ఒక్కరు ఫారం 12 అందజేయాలన్నారు. ఈ సందర్భంగా పిఓలకు మాస్టర్ ట్రైనర్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. అలంపూర్ నియోజకవర్గంలో నుండి 300లకు పైగా పిఓ, ఎపిఓలు హాజరయ్యారు. కార్యక్రమంలో అలంపూర్ నియోజకవర్గ కేంద్రం తహసిల్దార్ మంజుల, ఇటిక్యాల తహసిల్దార్ నరేందర్, ఎర్రవల్లి మండల ఇంఛార్జి తహసిల్దార్ నందిని, ఎన్నికల డిటి వేణుగోపాల్‌రెడ్డి, ఆర్ఐలు శంషీర్, నరేష్, ఆయా మండలాల తహసిల్దార్‌లు, డిప్యూటి తహసిల్దార్లు, ఆర్ఐలు, ఎంపిడిఓలు, ఎంపిఓలు, ప్రిసైడింగ్ అధికారులు అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, మాస్టర్ ట్రైనర్స్ పాల్గొన్నారు.

పిఓ, ఎపిఓలకు శిక్షణ ఇస్తున్న మాస్టర్ ట్రైనర్

తహసిల్దార్లతో మాట్లాడుతున్న ఆర్డీఓ రామచందర్

నరేంద్రమోడీతోనే దేశ భద్రత..

మొదటి పేజీ తరువాయి భాగం..

భారత్, సీసీ రోడ్లు, పంచాయతీల అభివృద్ధి, అంగన్‌వాడిలలో పౌష్టికాహారం, రైతులకు పెట్టుబడి సాయం, మహిళలకు ఉచితంగా ఉజ్వల గ్యాస్ కనెక్షన్, విశ్వకర్మ పేరుతో కులవృత్తుల కోసం ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తున్నామని అన్నారు. దేశంకోసం మోదీ పాలమూరు కోసం అరుణమ్మను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ అభ్యర్థి పెద్ద పెద్ద ఫ్లెక్సీలు వేయిస్తున్నాడు కానీ అందులో వాళ్ల ప్రధాని ఎవరో చెప్పడం లేదు, కనీసం రాహుల్‌గాంధి, వాళ్ల పార్టీ అధ్యక్షుడు ఖర్గే ఫొటో ఫ్లెక్సీలలో పెట్టుకోవడం వారికి ఇష్టం లేదంటే ప్రజల ఆలోచించుకోవాలని అన్నారు. ఈ జిల్లా వాళ్లు సీఎం బొమ్మను చూసి ఓటేస్తారని అనుకుంటున్నారేమో అని విమర్శించారు. మనకు శ్రీరాముని అక్షింతలు పంపి మన రాముని మళ్లీ గుళ్లో ప్రతిష్టించిన మోదీని మనమంతా ఆశీర్వదించాలని సూచించారు. సర్జికల్ స్ట్రైక్‌తో ఈ దేశంవైపు చూసే ఉగ్రవాదులకు వణుకు పుట్టేలా చేసిన ఏకైక ప్రధానమంత్రి మోదీ అన్నారు. కావున దేవరకద్ర ప్రజలు జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి పార్టికి ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మహబూబ్‌నగర్ పార్లమెంట్ కన్వీనర్ దోకూర్ పవన్‌కుమార్‌రెడ్డి, దేవరకద్ర నియోజకవర్గ బిజెపి ఇంఛార్జి కొండ ప్రశాంత్‌రెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లా బిజెపి అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి నంబిరాజు, షాద్‌నగర్ అసెంబ్లీ ఇంఛార్జి అందె బాబయ్య, బిజెపి సీనియర్ నాయకులు యజ్ఞభూపాల్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు ఎగ్గని నరసింహులు, సుదర్శన్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి కొత్తకాపు నారాయణరెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ కుర్వ రమేష్, వివిధ మండలాల బిజెపి మండల అధ్యక్షులు దశరథ, కృష్ణంరాజు, రవిందర్‌రెడ్డి, ఆయా మండలాల బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధి పనుల్లో నాణ్యతగా ఉండాలి..

ఎంపిడిఓ ఆంజనేయులు

ఉపాధి పనులను పరిశీలిస్తున్న ఎంపిడిఓ ఆంజనేయులు

లింగాల,ఏప్రిల్01 ప్రభాతవార్త:ఉపాధి కూలీలు చేసే పనుల్లో నాణ్యతగా ఉండాలని ఎంపిడిఓ ఆంజనేయులు అన్నారు. సోమవారం మండల పరిధిలోని అవుసలికుంట గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ ఆంజనేయులు మాట్లాడుతూ చెరువులోని పూడికతీత పనులు, పొలాల్లో రాళ్ళను తొల గించడం తదితర పనులు చేపట్టడం జరిగిందన్నారు. అదేవిధంగా నర్స రీలో మొక్కలకు సకాలంలో అందించాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. ఉపాధి పనుల్లో కూలీల సంఖ్యను పెంచాలని సూచించారు. కార్యక్ర

అరుణమ్మ వెంటే మేమంతా..

అరుణమ్మ గెలుపే లక్ష్యంగా పని చేస్తామని

హామీ ఇచ్చిన ఊర్కొండ మండలాల కార్యకర్తలు

మిడ్జిల్, ఏప్రిల్ 01 ప్రభాతవార్త : మహబూబ్‌నగర్ పార్లమెంట్ పరిధిలో బిజెపి ఎన్నికల ప్రచారం జోరందుకుంది. ఎటు వెళ్లినా అభ్యర్థి అరుణమ్మకు ప్రజలు జేజేలు పలుకుతున్నారు. అడుగడుగునా నీరాజనాలు పలుకుతున్నారు. తాజాగా సోమవారం జడ్చర్ల నియోజకవర్గం మిడ్జిల్‌లో ఊర్కొండ మండలాల ముఖ్య నాయకుల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. పార్టీ అభ్యర్థి గెలుపునకు బూత్‌స్థాయి నుంచి ప్రతి కార్యకర్త చేయాల్సిన ప్రచారం విధి విధానాలను నేతలు వివరించారు.

ఫిర్యాదులను తక్షణమే పరిష్కారం చేయాలి..

జిల్లాలోని ఎస్పై, సీఐలను ఆదేశించిన ఎస్పీ రితిరాజు

గద్వాల ప్రతినిధి ఏప్రిల్ 1 ప్రభాతవార్త: ప్రజావాణి ప్రజా ఫిర్యాదుల స్వీకరణ దినం సందర్భంగా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి జిల్లా పోలీసు కార్యాలయానికి 6 ఫిర్యాదులు రావడం జరిగిందని వాటిని సంబంధిత ఎస్సైలు, సీఐలు సత్వరమే పరిష్కారం చూపాలని ఎస్పీ రితిరాజు తెలిపారు. ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను జిల్లా ఎస్పీ రితిరాజ్ స్వయంగా విన్నారు. వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా వారికి సూచించడమైంది. ప్రజలు తీసుకువచ్చిన ఫిర్యాదులపై చట్టప్రకారం తక్షణ చర్యలు తీసుకుని బాధితులకు న్యాయం చేకూర్చే ఏ ఫిర్యాదులు పెండింగు లేకుండా చూడాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 కి కాల్ చేసి పోలీసువారికి సమాచారం ఇవ్వాలని సూచించారు. సోమవారం వచ్చిన ఫిర్యాదులు సపోట పండ్ల తోటకు నిప్పు అంటించిన అంశంకు సంబంధించి 01 ఫిర్యాదు వచ్చిందన్నారు. గొడవలకు సంబంధించి 1 ఫిర్యాదు వచ్చిందన్నారు. రోడ్డు ప్రమాదానికి సంబంధించి 01 ఫిర్యాదు. ఇతర అంశాలకు సంబంధించి 3 ఫిర్యాదులు వచ్చినట్లు ఎస్పీ తెలిపారు.

విద్యా ప్రధాత రామ్మోహన్ ఉద్యోగ పదవి విరమణ

ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ కాశీం, కోదండరాం, జడ్పీ చైర్మన్ సరిత తిరుపతయ్య

అలంపూర్ ఏప్రిల్ 1 ప్రభాతవార్త: జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండలం జులకల్ గ్రామంలో విధులు నిర్వహిస్తున్న రామ్మోహన్ ఉద్యోగ పదవి విరమణ కార్యక్రమం సోమవారం శాంతినగర్‌లోని భవానీ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ప్రొఫెసర్ కాశీం కోదండరాం, జిల్లా జడ్పిచైర్మన్ సరిత తిరుపతయ్య పాల్గొన్నారు. ఈసందర్భంగా పదవీ విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమంలో వారు పాల్గొని ఆయనకు శాలువా పూలమాలలతో సన్మానించారు. అనంతరం ప్రోఫెసర్ కాశీం కోదండరామ్, సరిత మాట్లాడుతూ తన ఉపాధ్యాయ వృత్తిలో ఉండి కూడా ప్రజా సమస్యలపై స్పందిస్తూ సామాజిక సేవా భావంతో ముందుకు వెళ్లారన్నారు. ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్న పాఠశాలలో విద్యార్థులకు విద్యతో పాటు సామాజిక సేవల గురించి తెలియజేయాలన్నారు. రామ్మోహన్ అనేక మంది విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దారని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు తమ విధుల్లో పదవి విరమణ పొందిన అనంతరం ప్రజాసేవలో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ఆయా మండలాల విద్యాశాఖాధికారులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రజా వివిధ గ్రామాల ప్రజలు, విద్యార్థి విద్యార్థినిలు పాల్గొన్నారు.

వేసవి వడదెబ్బ తగలకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

- వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులతో కలెక్టర్ సమీక్ష

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్ 01 ప్రభాతవార్త: పగటిపూట ఉష్ణోగ్రతలు పెరిగినందున వడదెబ్బ సోకకుండా ప్రతి ఒక్కరు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వడదెబ్బ ప్రభావాలపై ప్రజలకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నియోజకవర్గ ప్రత్యేకాధికారులు, ఆర్‌డబ్ల్యూఎస్, ఇంజనీయర్లు, మండల ప్రత్యేకాధికారులు, ఎంపీడీఓలు, ఎంపీఓలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ 0-5 లోపు పిల్లలు, 60 సంవత్సరాల వృద్ధులు, ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దన్నారు. ఉపాధి హామీ కూలీలు 12 గంటల లోపు పనులు పూర్తి చేసుకోవాలని, ఏప్రిల్, మే నెలల్లో వేసవి తీవ్రత ఎక్కువగా ఉంటుందని, 12 నుంచి 4 గంటల వరకు బయట తిరగవద్దన్నారు. బయటకు వెళ్లేటప్పుడు గొడుగు, క్యాప్ వంటివి వినియోగించాలన్నారు. వాటర్ ఎక్కువగా తీసుకోవాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్స్ అందుబాటులో ఉంచాలన్నారు. ఏపీఎం, పీఓలకు ఫీల్డ్ సిబ్బందికి తగిన శిక్షణ అందించాలన్నారు. పట్టణాల్లో, గ్రామాల్లో సన్ స్ట్రోక్‌పై విస్తృత ప్రచారం చేయాలని, ఎవరైన వడదెబ్బకి గురైతే వెంటనే వారిని అత్యవసరమైతే ప్రభుత్వాసుపత్రికి తరలించాలని, ఎస్‌హెచ్‌జీ గ్రూపులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. ఉపాధి కూలీలను ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు పని కల్పించాలన్నారు. పీహెచ్‌సీ, సబ్ సెంటర్లలో వైద్యులు అందుబాటులో ఉండాలని, ఎండ తీవ్రతను బట్టి ప్రజలెవ్వరు బయట తిరగకుండా ఇంట్లోనే ఉండి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

చలివేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే

రాజాపూర్, ఏప్రిల్ 01 ప్రభాతవార్త : రాజాపూర్ మండల పరిధిలోని రంగారెడ్డిగూడ గ్రామంలో ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి చలివేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత స్వచ్ఛంద సేవలు ఎంచుకొని స్వచ్ఛంద సేవలో రాణించాలని, సమాజంలో ప్రజలకు సేవ చేస్తూ తల్లిదండ్రులకు పుట్టిన ఊరికి మంచిపేరు తేవాలని సమాజంలో గౌరవంగా బ్రతకాలని యువత అనుకుంటే ఏదైనా సాధించి చూపిస్తారని ఈ సందర్భంగా యువతను ప్రోత్సహిస్తూ యువతను అనిరుధ్‌రెడ్డి ఉద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో రాములునాయక్, ఎంపిటిసి సునిత భర్త శ్రీనివాస్‌నాయక్, దస్రూనాయక్, వెంకట్‌నాయక్, గోపినాథ్ నాయక్, శేఖర్‌గౌడ్, శ్రీనివాస్‌నాయక్, దేవ్యనాయక్, రూప్‌సింగ్ నాయక్, ధర్మానాయక్, పూర్యనాయక్, రమేష్‌నాయక్, నారాయణ నాయక్, రేవంత్‌నాయక్, వెంకట్‌నాయక్, దశరథ్ నాయక్ పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి నివారించాలి :జిల్లా కలెక్టర్

మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 01 ప్రభాతవార్త : వేసవిలో తాగునీటి ఇబ్బందులు లేకుండా అధికారులు, జిల్లా యంత్రాంగం తగు చర్యలు తీసుకోవాలని మహబూబ్‌గర్ కలెక్టర్ రవినాయక్ ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయ భవనంలో కలెక్టర్ కార్యాలయం నుండి వెబెక్స్ ద్వారా మండల, గ్రామ ప్రత్యేక అధికారులు ఎంపిడిఓలు, మిషన్ భగీరథ ఏఈలు, ఎంపిఓలు పంచాయతీ కార్యదర్శులతో జిల్లా కలెక్టర్ త్రాగునీటి సరఫరాపై మండలాల వారిగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ త్రాగునీటి సరఫరాపై పటిష్ట కార్యాచరన రూపొందించాలన్నారు. త్రాగునీటి సమస్య ఉంటే రిపేర్‌లు చేపట్టాలని బోర్లను ఫ్లషింగ్ చేయాలని, మోటార్లను, హ్యాండ్ పంప్స్, మరమ్మతులు చేయాలని, పైప్‌లైన్ల లీకేజీలు సరి చేయాలని ఆదేశించారు. అధికారులు తాగునీటిపై సమన్వయం చేసుకుని పని చేయాలన్నారు. జిల్లా అధికారులు, మండల అధికారులు, గ్రామ అధికారులు గ్రామాలు సందర్శించి త్రాగునీటి సరఫరాపై సమీక్షించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. మిషన్ భగీరథ ద్వారా గ్రామాల్లో నీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా క్రమం తప్పకుండా సరఫరా అయ్యేలా చూడాలన్నారు. నీటికి ఇబ్బందులు ఉన్నచోట రైతుల బోర్లు, ప్రైవేట్ బోర్ల ద్వారా నీటిని సేకరించి సరఫరా చేయాలన్నారు. గ్రామ మండల స్థాయిలో, ప్రజలకు మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా నీటిని వృధా చేయకుండా, నీటిని పొదుపు చేయడానికి, అవగాహన కల్పించాలని తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్ మాట్లాడుతూ వేసవి కాలానికి సంబంధించి గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, గ్రామాల్లో, నల్లా కలెక్షన్లు, మిషన్ భగీరథ పైప్‌లైన్, బోర్లను పరిశీలించాలన్నారు. బోర్లు, పైప్‌లైన్, వాల్స్‌లను రిపేర్లను శనివారం వరకు త్వరగా పూర్తి చేసి (డిఎస్ఆర్) ఆన్‌లైన్‌లో త్వరగా రిపోర్టు చేయాలన్నారు. మిషన్ భగీరథ ద్వారా త్రాగునీటి సోర్స్ నుండి గ్రామంలోని ఓహెచ్ఎస్ఆర్‌కు త్రాగునీటి సరఫరాలో ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మండల, గ్రామ ప్రత్యేక అధికారులు మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపిడిఓలు, సమన్వయం చేసుకుంటూ త్రాగునీటి సరఫరా సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. సమావేశంలో డిపిఓ వెంకటేశ్వర్లు తదితరులు హాజరయ్యారు.

చలివేంద్రం ఏర్పాటు..

మాగనూరు, ఏప్రిల్ 01 ప్రభాతవార్త : మహాత్మా జ్యోతిభాపూలె విగ్రహ కమిటి ఆధ్వర్యంలో సోమవారం ఉదయం కొల్పూరు గ్రామ పంచాయతీ ఆవరణలో బస్టాండ్ దగ్గర చలివేంద్రం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మహాత్మా జ్యోతిభాపూలె విగ్రహ కమిటి వ్యవస్థాపకులు కెవి నరసింహ మాట్లాడుతూ ఈ చలివేంద్రాన్ని కొల్పూరు గ్రామ ప్రజలు, ఇతర గ్రామ ప్రజలు ప్రయాణీకులు పెద్దలు, చిన్నలు వినియోగించుకోవాలని కోరారు. ప్రతి సంవత్సరం వేసవికాలంలో నీటి ఎద్దడిని గమనించిన మహాత్మా జ్యోతిబాపూలె విగ్రహ కమిటి వ్యవస్థాపకులు, నాయకులు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి అందరి దాహం తీర్చాలని కమిటి నిర్ణయం తీసుకోవడంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. గ్రామ పెద్దల సమక్షంలో రిబ్బన్ కటాచేసి ప్రారంభించారు. కార్యక్రమంలో మహాత్మా జ్యోతిబపూలె విగ్రహ కమిటి వ్యవస్థాపకులు కమిటి నాయకులు, గ్రామ పెద్దలు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు. కార్యక్రమంలో కెవి నరసింహ పుంజనూరు నడిపి బాలప్ప, పుట్టి తాయప్ప బంగి రాకేష్, కెవి గణేష్ పాల్గొన్నారు.

పదవి విరమణ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే

మక్తల్, ఏప్రిల్ 01 ప్రభాతవార్త : పట్టణంలోని వట్టం రవి కన్వెన్షన్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన మక్తల్ మండలం గుడిగండ్ల గ్రామం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎఫ్ఎసి ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహించి ఉద్యోగ విరణ పొందిన కృష్ణయ్యసార్‌ను ఘనంగా శాలువాతో సన్మానించి భరతమాత చిత్రపటంతో కూడిన జ్ఞాపికను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అందజేశారు. కార్యక్రమంలో వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ప్రతినిధులు, ఉపాధ్యాయులు, అనిల్‌గౌడ్, రవిందర్, విభీషణ, భీంరెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలోనే గిరిజనుల సంక్షేమం..

- గిరిజనులను ఎస్టీల్లో చేర్చింది ఇందిరాగాంధీ

- ఆదివాసీలను విస్మరించిన బీజేపీ

- రేపటి నుంచి ఆదివాసీ కాంగ్రెస్ విజయయాత్ర

- సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు, మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి

- వంశీచంద్‌రెడ్డికే భారీ మెజార్టీతో గెలిపిస్తాం; లింగంనాయక్

మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 1, ప్రభాతవార్త: దేశంలో గిరిజనుల సంక్షేమానికి పాటు పడింది కాంగ్రెస్ పార్టీ అని సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు, మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో సోమవారం జిల్లా కాంగ్రెస్ ఆదివాసీ విభాగం అధ్యక్షుడు లింగం నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎస్టీ సెల్ పార్లమెంటరీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గిరిజనులను ఎస్టీ జాబితాలో చేర్చి రిజర్వేషన్లు కల్పించి నాటి ప్రధాని ఇందిరాగాంధీ అని గుర్తుచేశారు. గిరిజనుల సంక్షేమానికి కాంగ్రెస్ అన్నివిధాలా కృషి చేసిందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గిరిజనుల సంక్షేమాన్ని విస్మరించిందని పదేండ్లలో ఏ ఒక్క పథకం అమలు చేయలేదన్నారు. రామ మందిరం విగ్రహ ప్రతిష్ఠాపనలో రాష్ట్రపతినే దూరం పెట్టారని చెప్పారు. పార్లమెంట్ భవనం ప్రారంభంలోన రాష్ట్రపతికి ఆహ్వానం పంపలేదంటూ గిరిజనుల పట్ల బీజేపీ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి అర్థమవుతుందన్నారు.

మాట్లాడుతున్న చల్లా వంశీచంద్‌రెడ్డి

పార్లమెంట్ ఎన్నికల్లో గిరిజనులు బీజేపీకి తగిన బుద్ధి చెప్పాలన్నారు. లింగం నాయక్ మాట్లాడుతూ రేపటి నుంచి మహబూబ్‌నగర్ పార్లమెంటరీ నియోజకవర్గంలో ఆదివాసీ విజయ యాత్ర చేపడతున్నట్లు వివరించారు. పార్లమెంట్ పరిధిలోనొ 750 గిరిజన తండాల్లో ఎన్నికలు ముగిసే వరకు యాత్ర చేపడుతామన్నారు. యాత్రలో సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలు, విధివిధానాలపై గిరిజనులకు వివరిస్తామన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో గిరిజనులు 80శాతం కాంగ్రెస్‌కు మద్దతుగా నిలిచారని పార్లమెంట్ ఎన్నికల్లో 100శాతం మద్దతు ఇస్తామన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి గెలిస్తే పాలమూరుకు జరిగే లాభాలపై వివరిస్తామన్నారు. సీఎం సొంత జిల్లా కావడంత ఎంపీ అభ్యర్థిని అధిక మెజార్టీతో గెలిపించి రేవంత్‌రెడ్డికి బహుమతిగా ఇస్తామన్నారు. కార్యక్రమంలె రాష్ట్ర కాంగ్రెస్ ఆదివాసీ కన్వీనర్లు గోపాల్‌నాయక్, గంగ్యానాయక్,వైస్ చైర్మన్ శేఖర్‌నాయక్, పట్టణ అధ్యక్షుడు రవినాయక్, మండల అధ్యక్షుడు తులసీరాంనాయక్ పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డిని విమర్శించే అర్హత నీకెక్కడిది..

డికె అరుణ పాలమూరుకు చేసిందేమి లేదు

ఓటమి భయంలో మతిభ్రమించి మాట్లాడుతున్నారు

డికె కుటుంబానికి రాజకీయ భిక్ష పెట్టింది కాంగ్రెస్సే

మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 01 ప్రభాతవార్త : రేవంత్‌రెడ్డిని విమర్శించే స్థాయి, అర్హత డికె అరుణకు లేదంటూ,ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాలిగోటికి డికె అరుణ సరిపోరంటూ మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి విరుచుకుపడ్డారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమిభయం పట్టుకుని డికె అరుణ మతిభ్రమించి మాట్లాడుతున్నారని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని విమర్శించే స్థాయి డికె అరుణకు లేదని జిఎంఆర్ అన్నారు.ముఖ్యమంత్రిని విమర్శిస్తే మీడియాదృష్టిలో పడొచ్చు అన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రిని డికె అరుణ విమర్శిస్తున్నారని అరుణ తీరుపై మండిపడ్డారు. డికె అరుణ బిజెపి పార్లమెంట్ అభ్యర్థిత్వాన్ని ఎవరు సపోర్టు చేయడం లేదన్నారు. ఆమెకు బిజెపి కార్యకర్తలు సహకరించడం లేదని, డికె అరుణ తీరు బిజెపి కార్యకర్తలకు కూడా నచ్చడం లేదని పేర్కొన్నారు. మరోసారి ముఖ్యమంత్రిపై విమర్శలు చేస్తే కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. డికె అరుణకు, డికె అరుణ తండ్రికి, తమ్ముడికి ఎమ్మెల్యేలను చేసి, మంత్రిగా చేసి వారికి, వారి కుటుంబానికి రాజకీయ బిక్ష పెట్టిన కాంగ్రెస్ పార్టీని విమర్శించడం అవకాశవాద, వెన్నుపోటు రాజకీయాలకు నిదర్శనమన్నారు. ఎమ్మెల్యేగా,మంత్రిగా పాలమూరు జిల్లాకు డికె అరుణ చేసిందేమి లేదని, ఆమె మంత్రిగా, ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఆమె భర్త చేసిన లిక్కర్ దందా, సారా దందా,కాంట్రాక్టర్లను

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జిఎంఆర్

బెదిరించడం లాంటి అరాచకాలు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రజలు మర్చిపోలేదని అన్నారు. గత పదేళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రానికి మోడీ చేసిందేమీ లేదని తెలిపారు. డికె అరుణ బిజెపిలో చేరి జాతీయ పదవి తెచ్చుకున్నారు తప్ప మహబూబ్‌నగర్ జిల్లాకు డికె అరుణ ఏం సాధించారని ప్రశ్నించారు. వంద రోజుల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆదరాభిమానాలను చూరగొంటే, డికె కళ్లు మండుతున్నాయని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి డికె అరుణ పోటీనే కాదని, రెండు లక్షల ఓట్ల భారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. డికె అరుణను చిత్తుగా ఓడించి పాలమూరు పార్లమెంట్ ప్రజలు డికె అరుణను రాజకీయ సమాధి చేయబోతున్నారని, డికె అరుణ ఒక అవుట్ డేటెడ్ పొలిటిషన్ అని, గద్వాలలో బిజెపి పార్టీని, బిఆర్ఎస్‌కు తాకట్టు పెట్టిన విలువలు లేని రాజకీయ నాయకురాలు డికె అరుణ అని జిఎంఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పూటకో పార్టీ మారే డికె అరుణకు రాహుల్‌గాంధి పేరు ఎత్తే అర్హత కూడా లేదని జిఎంఆర్ మండిపడ్డారు. తదనంతరం మాట్లాడుతూ కెసిఆర్‌కు అధికారం పోయాక రైతులు గుర్తుకొచ్చారని, అధికారంలో ఉన్న పదేళ్లలో ఏనాడు రైతుల గురించి ఆలోచించని కెసిఆర్ నేడు పంట పొలాలను పరిశీలించడం విడ్డూరంగా ఉందన్నారు. గతేడాది వండగండ్ల వానతో వేలాది ఎకరాల్లో పంట నష్టపోతే పరిహారం ఇవ్వని పిట్టల దొర కెసిఆర్ రైతుల గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రాజకీయ లబ్దికోసమే కెసిఆర్ పంట పొలాలను పరిశీలిస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్, టిపిసిసి అధికార ప్రతినిధి గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి, మహబూబ్‌నగర్ మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్‌గౌడ్, మహబూబ్‌నగర్ మాజీ మున్సిపల్ ఛైర్మన్ రాధా అమర్, మాజీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బెక్కరి అనిత, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రి, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మణ్‌యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మత్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు సాయిబాబా, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఫయాజ్ పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయం!

కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేరుస్తాం:ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

చిన్నంబావి, ఏప్రిల్ 01 ప్రభాతవార్త : పార్లమెంట్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని, ఇచ్చిన హామీలు అమలు పరచడానికి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సోమవారం కొల్లాపూర్ పట్టణంలో నిర్వహించిన అచ్చంపేట, కల్వకుర్తి నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లు, బూత్ లెవల్ కమిటి సభ్యుల సమావేశానికి ముఖ్య అతిథిగా నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరయ్యారు. అసెంబ్లీ ఎన్నికల మాదిరిగానే పార్లమెంట్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీని అత్యధిక స్థానాల్లో గెలిపించి తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియాగాంధికి బహుమానంగా ఇద్దామని పిలుపునిచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ఐదు అమలు చేసిందని, బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఇచ్చిన హామీలను అమలు చేయలేదన్నారు. 100 రోజుల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేసి పేదలకు న్యాయం చేసిన పార్టీ కాంగ్రెస్ అని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ తాను చేసిన తప్పులకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేస్తున్నారని ధ్వజమెత్తారు. మీ అసమర్థత వల్లే నేడు రాష్ట్రంలో ఇలాంటి పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. రాజకీయ లబ్ది పొందేందుకు పంటలు ఎండిపోయాయంటూ జిల్లా పర్యటనలు చేస్తున్నారని విమర్శించారు. చేసేదంతా చేసి మొసలి కన్నీరు కాస్తున్నారని అన్నారు. దళితులకు మూడెకరాల భూమి నుంచి దళితబంధు వరకు ఇచ్చినా ఏ ఒక్క హామీని నెరవేర్చని ఘనత కెసిఆర్‌కే దక్కుతుందని పేర్కొన్నారు. దక్షిణ తెలంగాణలో ఒక్క ఇరిగేషన్ ప్రాజెక్టయినా పూర్తి చేశారా? ఈ ప్రాంతానికి కనీసం నీళ్లు ఇవ్వాలన్న ఆలోచనైనా చేశారా? యువతకు ఉద్యోగాలు ఇచ్చారా? పల్లెలను అభివృద్ధి చేశారా? ఏం చేశారని బిఆర్ఎస్ నాయకులు ఇవాళ ఓట్లు అడుగుతున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీతోనే సుస్థిర అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని అందుకే పార్లమెంట్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుందామని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కెసిఆర్‌ను దుర్మార్గుడు అన్న ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఇప్పుడు ఆయన పంచనే చేరాడని, ప్రవీణ్‌కుమార్‌కు ఓట్లు అడిగే హక్కు లేదన్నారు. కార్యక్రమంలో అచ్చంపేట, కల్వకుర్తి ఎమ్మెల్యేలు వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్‌కర్నూల్ కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి మల్లురవి, మాజీ ఎంపి మంద జగన్నాథం, మాజీ మంత్రి చిత్తరంజన్‌దాస్, టిపిసిసి సభ్యులు చింతలపల్లి జగదీశ్వర్‌రావు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జూపల్లి కృష్ణారావు

'పాలమూరు'కు బీజం వేసింది నేనే..

- కాంగ్రెస్‌లా అబద్ధపు హామీల ఇవ్వం

- గల్లీలో ఎంపీగా గెలిచినోళ్లంతా ఢిల్లీలో మకాం..

- నేను లోకల్..ఇక్కడే ఉంటా..

- బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి డీకే అరుణ

మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 1, ప్రభాతవార్త: పాలమూరు -రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి బీజం వేసింది తానేనని ఆనాడు ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డితో కొట్లాడి సర్వే జీవో తెచ్చింది తానేనని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి డీకే అరుణ అన్నారు. జడ్చర్లలో నిర్వహించిన బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రాజెక్టు గురించి ఆనాడు మాట్లాడనోళ్లు ఇప్పుడు ఎందుకు మాట్లాడుతున్నారని ప్రశ్నించారు. పార్టీ పోస్టుకు అధికారంలో ఉన్న పోస్టుకు తేడా కూడా తెలియని కాంగ్రెస్ నేతలు పాలమూరు ప్రాజెక్టుకు జాతీయ హోదా గురించి నన్ను ప్రశ్నిస్తున్నారని దుయ్యబట్టారు. అయినా పాలమూరు ప్రాజెక్టు మొదట ప్రతిపాదించిన డీపీఆర్ ఉందా..అదే డీపీఆర్ తీసుకొస్తే జాతీయ హోదాపై తాను కేంద్రంతో మాట్లాడుతానన్నారు. తాము కాంగ్రెస్ పార్టీల అబ్బపు హామీలు ఇవ్వమని, మా ఇస్తే తప్పక అమలు చేస్తామని మోదీ గ్యారంటీ అన్నారు. ఆర్టికల్ 370 ర్దు చేసానతమని చెప్పి చేశామని, అయోధ్యలో రామమందిర నిర్మాణం చేపడుతామని చెప్పి చేశామన్నారు. దేశంలో మోడీకి ప్రత్యామ్నాయం ఎవరు లేరని స్పష్టం చేశారు. రాష్ట్రంలో 17సీట్లు గెలిస్తే రాహుల్ గాంధీ ప్రధాని అయితాడా ఎలా సాధ్యపడుతుందన్నారు. కేంద్రంలో రాహుల్ ప్రధాని అయితే ఆరు గ్యారంటీలు అమలు చే